


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 30 సోమవారం | జూన్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 285
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## సైనిక కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి



3 పాకిస్థాన్ సైనిక వాహన శ్రేణిపై ఆత్మాహుతి దాడి

## పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట..



3 పూరీలో వైభవంగా సాగుతోన్న జగన్నాథ రథయాత్ర

## నేషనల్ హైవేపై ఏఐ సిస్టమ్..

ట్రాఫిక్ ఉల్లంఘిస్తే వెంటనే చలాన్



5

## న్యూస్ ఛానెల్‌పై దాడి..



2 మధుసూదనాచారి, బాల్క సుమన్‌పై కేసు నమోదు

## స్వేచ్ఛకు..నాకు మధ్య జరిగింది ఇదే..



2 5 పేజీల లేఖ విడుదల చేసిన పూర్ణచందర్

## వారెన్ బఫెట్ గొప్ప మనసు



7 ఒకేసారి రూ. 50 వేల కోట్లు దానం.. మొత్తం రూ. 5 లక్షల కోట్లు!

# నెరవేరిన పసుపు రైతుల కల

అమిత్ షా

- నెరవేరిన పసుపు రైతుల నాలుగు దశాబ్దాల కల
- కేంద్ర మంత్రుల సమక్షంలో ఘనంగా ప్రారంభోత్సవం
- మోదీ నాయకత్వంలోనే సాధ్యమైన పసుపుబోర్డు: అమిత్ షా
- 2030 నాటికి బిలియన్ డాలర్ల పసుపు ఎగుమతి లక్ష్యం
- జియో ట్యాగింగ్, శిక్షణతో ఆధునిక సాగుపై దృష్టి
- బీజేపీ ఎంపీల కృషికి అమిత్ షా ప్రశంస
- నిజామాబాద్‌కు పసుపు రాజధాని గుర్తింపు

2



నిజామాబాద్-నవభూమిబ్యూరో

నిజామాబాద్ పసుపు రైతుల దశాబ్దాల కల నెరవేరింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పసుపు బోర్డును ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ.. పసుపు రైతుల 40 ఏళ్ల కలను ప్రధాని మోదీ నెరవేర్చారన్నారు. తెలంగాణ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 2030 నాటికి ఒక బిలియన్ డాలర్ల విలువైన పసుపును ఎగుమతి చేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నిజామాబాద్ పసుపుకు రాజధాని లాంటిదని అమిత్ షా అన్నారు. దశాబ్దాల పోరాటం తర్వాత నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు కల ఎట్టకేలకు సాకారం అయింది. నిజామాబాద్ పసుపు రైతులు దాదాపు 40 ఏళ్లుగా పసుపు బోర్డు కోసం పోరాడగా.. ఈ ఏడాది జనవరి 14న కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటుపై అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ ఈ బోర్డును వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం భవనం నిర్మాణం జరిగి పూర్తి స్థాయిలో నిజమాబాద్‌లోని వినాయక నగర్‌లో కొలువుదీని పసుపు బోర్డును.. ఆదివారం కేంద్ర హోమంత్రి అమిత్‌షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన అమిత్

# ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

- 477 డ్రోన్‌లు, 60 క్షిపణులు..ప్రయోగించిన రష్యా
- సైనికులను, పౌరులను కోల్పోయిన ఇరుదేశాలు
- 249 డ్రోన్‌లను కూల్చేశామన్న ఉక్రెయిన్
- పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌ను ప్రోత్సహిస్తున్నాయన్న రష్యా



**మాస్కో-నవభూమిబ్యూరో:** రష్యా- ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం ఏండ్లుగా కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధంలో రెండు దేశాలు పెద్ద ఎత్తున సైనికులను, పౌరులను కోల్పోయాయి. ఈ నేపథ్యంలోనే రష్యా యుద్ధం మొదలైన నాటి నుంచి గతంలో ఎన్నడూ చేయనంత భారీ స్థాయిలో ఉక్రెయిన్ పై వైమానిక దాడులు చేసింది.

గత రాత్రి రష్యా 477 డ్రోన్‌లు, 60 క్షిపణులు ఉన్నాయని ఉక్రెయిన్ వాయుసేన వెల్లడించింది. వాటిలో 249 డ్రోన్‌లను కూల్చేశామని, మరో 226 డ్రోన్‌లు ఎలక్ట్రానిక్ జామింగ్ వ్యవస్థలవల్ల వాటంతటవే కూలిపోయాయని తెలిపింది. ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ కమ్యూనికేషన్ కమాండర్ యూరీ ఇహ్‌నాట్ మాట్లాడుతూ.. గత రాత్రి అతిపెద్ద దాడి జరిగిందని తెలిపారు.


ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని రష్యా ఆయుధాలను ప్రయోగించినట్లు ఇహ్‌నాట్ చెప్పారు. పోలాండ్ గగనతల రక్షణ కోసం మిత్ర దేశాల యుద్ధ విమానాలు రంగంలోకి దిగినట్లు తెలిపారు.

ఖెర్సాన్ ప్రావిన్సులో జరిగిన దాడుల్లో ఒకరు మరణించినట్లు అక్కడి గవర్నర్ వెల్లడించారు. కాగా రష్యాలో వేర్పాటువాదాన్ని పశ్చిమ దేశాలు ప్రోత్సహిస్తున్నాయని, ఉక్రెయిన్‌తో చేస్తున్న యుద్ధంలో జోక్యం చేసుకుంటున్నాయని రష్యా వాడ్లిమిర్ పుతిన్ ఆరోపించారు.

# పాలనలో ఏఐ వినియోగం..?

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- గవర్నెన్స్‌ను సామాన్యుల వద్దకు చేర్చాలని నిర్ణయం
- ఏఐపై ఆసక్తి, పరిజ్ఞానం ఉన్న సిబ్బంది ఎంపిక
- అన్ని శాఖలకు ప్రత్యేక సీఎస్ లేఖ రాసినట్లు వినికిడి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

ప్రస్తుతం ఎక్కడచూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హవా నడుస్తోంది. ఏఐ అన్ని రంగాలనూ ప్రభావితం చేస్తోంది. మానవుడు పరిష్కరించలేని ఎన్నో క్లిష్టమైన సమస్యలకు ఏఐ క్షణాల్లో మార్గం చూపుతోంది. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఏఐ వినియోగం పెరిగిపోయింది. అన్ని రంగాల్లోకి ఏఐ చొచ్చుకొచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో ఏఐను పాలనలో విస్తృతంగా వినియోగించి గవర్నెన్స్ ను సామాన్య ప్రజల వద్దకు చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

# ఏపీ బీజేపీ అధ్యక్షుడి ఎంపికకు కసరత్తు

- ఇప్పటికే ఏపీ అధ్యక్షుడు ఖరారైనట్లు వినికిడి
- కేబినెట్‌లోకి దగ్గుపాటి పురంధ్రేశ్వరి?
- చంద్రబాబుకు అనుకూలంగా ఉండే నల్లారికి ఛాన్స్?
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావును ఎంపిక చేసినట్లు ప్రచారం

2




**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీ బీజేపీ కొత్త అధ్యక్షుడు ఖరారయ్యారు. పార్టీ నాయకత్వం ఇప్పటికే ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అయితే, విధానపరంగా అధ్యక్షుడి ఎంపిక కోసం ఈ రోజు షెడ్యూల్ విడుదల చేస్తున్నారు. రెండు రోజులు నామినేషన్ల స్వీకరణ తరువాత.. జూలై 1న కొత్త అధ్యక్షుడిని ప్రకటించనున్నారు. ఈ పదవి కోసం పలువురు ముఖ్య నేతలు రేసులో ఉన్నారు. చివరి నిమిషం వరకు ప్రయత్నాలు చేస్తున్నారు. సామాజిక సమీకరణాలు కీలకంగా మారాయి. అయితే, మోదీ - షా ద్వయం ఏపీలో వ్యూహాత్మకంగా

# వైసీపీలో మరో సీనియర్ నేత పెద్దారెడ్డి అరెస్ట్

- తాడిపత్రి వైసీపీ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అరెస్టు
- పెద్దారెడ్డికి జేసీ కుటుంబం మధ్య రాజకీయ గొడవలు
- పెద్దారెడ్డిని తాడిపత్రికి రానివ్వమని హెచ్చరించిన జేసీ
- పెద్దారెడ్డి తాడిపత్రికి వచ్చిన వెంటనే అరెస్టు చేసిన పోలీసులు

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వ హయాంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఇదివరకు గన్నవరానికి చెందిన మాజీ శాసన సభ్యుడు వల్లభనేని వంశీ మోహన్ అరెస్ట్ అయ్యారు. ఆ తరువాత మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. మద్యం కుంభకోణం వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ

# లొంగిపోయిన పూర్ణచందర్

- స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో పూర్ణచందర్‌కు 14 రోజుల రిమాండ్
- యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో నిందితుడు పూర్ణచందర్ అరెస్ట్
- పూర్ణచందర్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు
- పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెల్లడించిన నిందితుడు
- తన వెనుక ఓ రాజకీయ నేత ఉన్నారని కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌లో వెల్లడి
- పెళ్లి పేరుతో స్వేచ్ఛను మోసం చేసి, బెదిరించినట్లు అంగీకారం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్ణచందర్ గత రాత్రి పోలీసుల ఎదుట

# ఎమ్మెల్యేలపై సీఎం గుస్సా

- తెలుగుదేశం విస్తృత స్థాయి సమావేశానికి గైర్హాజరైన ఎమ్మెల్యేలు
- ఆహ్వానితుల్లో 56 మంది గైర్హాజరుపై సీఎం అసహనం
- సమావేశానికి గైర్హాజరైన 16 మంది విదేశాల్లో విహారం
- త్వరలో లెక్కలు తేలుస్తానని హెచ్చరించిన సీఎం చంద్రబాబు

2

**అమరావతి-నవభూమిబ్యూరో:** తెలుగుదేశం విస్తృత స్థాయి సమావేశానికి గైర్హాజరైన వారిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాలకంటే ఇతర పనులు ఎక్కువయ్యాయా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి గైర్హాజరై 16 మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో ఉండటంపై సీఎం సీరియస్ అయ్యారు. నియోజవర్గాల్లో ప్రజలకు దూరంగా ఉండటం సరికాదని హెచ్చరించారు. ఆహ్వానితుల్లో 56మంది గైర్హాజరయ్యారంటూ సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఉదయం ఎంత మంది వచ్చారు, సంతకాలు పెట్టి ఎంత మంది వెళ్లిపోయారు, సమావేశం చివరి వరకూ ఎంత మంది ఉన్నారో అందరి లెక్కలు తన వద్ద ఉన్నాయన్నారు. ప్రజలతో మమేకమైతేనే భవిష్యత్తు ఉంటుందని గట్టిగా చెప్పారు. తరచూ విదేశీ పర్యటనలు పెట్టుకునేవారు ఇక ఫారిన్‌లో ఉండటం మంచిదన్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టో అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. అమలు చేసిన హామీలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలనే అంశంపై సీఎం దిశా నిర్దేశం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఎమ్మెల్యేలపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలు తనకే సలహాలిస్తున్నారంటూ చంద్రబాబు ఛలోక్తులు వేశారు. పని చేయకుండా సలహాలకే పరిమితమయ్యే ఎమ్మెల్యేలు భవిష్యత్‌లో నాయకులుగా ఉండలేరన్నారు. కొందరు

# భద్రాచలం ఆదివాసి మహిళలపై ప్రధాని ప్రశంసలు

- 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్ల తయారీ
- 3 నెలల్లో 40 వేల శానిటరీ నాప్కిన్‌లను తయారు
- బిస్కెట్‌లు హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి
- మోదీ మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్‌లో ప్రస్తావన

2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

భద్రాచలం జిల్లాకు చెందిన ఆదివాసీ మహిళలపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. భద్రాచలం ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని, ఆ బిస్కెట్‌లు హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని ప్రధాని వెల్లడించారు. ఈ మహిళలే మూడు నెలల్లో 40 వేల శానిటరీ నాప్కిన్‌లను తయారు చేసి విక్రయించారని చెప్పారు. వారుని తాను అభినందిస్తున్నానని అన్నారు.ప్రధాని మోదీ ఆదివారం మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్‌లో మాట్లాడారు. ఆలిండియా

# మరో 3 నెలల్లో కర్ణాటక సీఎంగా డీకే?

- కర్ణాటక రాజకీయాల్లో మళ్లీ రాజుకున్న నాయకత్వ మార్పు చర్చ
- రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్ సీఎం కావచ్చన్న ఇక్బాల్ హుస్సేన్
- కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలతో కలకలం
- పార్టీ గెలుపు కోసం డీకే ఎంతో శ్రమించారని ప్రస్తావించిన ఇక్బాల్
- ఇది విప్లవం కాదు, కేవలం మార్పు మాత్రమేనని వెల్లడి

2



బెంగుళూరు-నవభూమిబ్యూరో

కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పుపై సాగుతున్న ఊహాగానాలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఏ. ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి. మరో రెండు లేదా మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి దక్కవచ్చని ఆయన ఆదివారం వ్యాఖ్యానించడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధిష్టానం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందా అని విలేకరులు ప్రశ్నించగా, ఇక్బాల్ హుస్సేన్ స్పందిస్తూ, "ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో అందరికీ తెలుసు. ఈ విజయం కోసం ఎవరు కష్టపడ్డారో, చెమటోడ్చి పనిచేశారో కూడా అందరికీ తెలిసిందే. ఆయన (డీకే శివకుమార్) వ్యూహాలు, కార్యక్రమాలు ఇప్పుడు చరిత్రలో నిలిచిపోయాయి," అని





## సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏ మాత్రం సహకరించడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్ రెడ్డి కాస్తా ఘాటుగా స్పందించారు. ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే ఏమిటో ప్రధాని మోదీని చూసి తెలుసుకోమంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మరి నువ్వు సిద్ధమా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రాజకీయాల కోసం ఇలా మాట్లాడితే.. ఎలా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. మీరు, మీ క్యాబినెట్ సహచరులు ఇలా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవిపై మంగళవారం క్లారిటీ వస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి.. నోటిఫికేషన్ ఈ రోజు వస్తుందన్నారు. సోమవారం నామినేషన్లు వేస్తారన్నారు. మంగళవారం నూతన అధ్యక్ష పదవిపై ప్రకటన వస్తుందని చెప్పారు. అయితే రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించనున్న సునీల్ బన్సల్, శోభా కర్లందాజ్లే సోమవారం రాష్ట్రానికి రానున్నారని వివరించారు. వారి సమక్షంలోనే నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు.

## రన్నింగ్ ట్రైన్‌లో ప్రసవం.. మధిర వద్ద ఘటన.. తల్లీ బిడ్డ క్షేమం..



**ఖమ్మం -నవభూమి:** తెలంగాణలోని ఖమ్మం జిల్లా, మధిర సమీపంలో ప్రయాణిస్తున్న ఒక రైలులో ఓ మహిళ పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం ద్వారా రైల్వే చరిత్రలో ఒక అద్భుత ఘట్టం నమోదైంది. ఈ సంఘటన రైల్వే సిబ్బంది, తోటి ప్రయాణికుల తక్షణ స్పందనకు, వారి అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది. టాటా నగర్ నుండి యశ్వంతపూర్ వైపు వెళ్తున్న టాటా నగర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న ఒక గర్భిణికి ఆకస్మికంగా పురిటి నొప్పులు మొదలయ్యాయి. ఆమె తీవ్ర వేదనతో బాధపడుతుండగా, ఆమె బంధువులు వెంటనే రైల్వే అధికారులకు, ముఖ్యంగా సమీపంలోని స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించారు. ఈ సమాచారం అందిన వెంటనే, రైల్వే యంత్రాంగం అప్రమత్తమైంది. రైలును నిలిపివేయడానికి, వైద్య సహాయం అందించడానికి అవసరమైన ఏర్పాట్లను వేగంగా చేపట్టారు.

రైలును సమీప స్టేషన్‌లో ఆపిన తర్వాత.. అక్కడ సిద్ధంగా ఉన్న రైల్వే మహిళా సిబ్బంది వెంటనే బోగీలోకి వెళ్లి, వైద్య నిపుణుల సమక్షంలో ఆ మహిళకు పురుడు పోశారు. వారి సమయస్ఫూర్తి, ధైర్యం నిజంగా ప్రశంసనీయం. ఈ క్లిష్ట పరిస్థితుల్లో.. అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, సురక్షితమైన ప్రసవానికి వీరు కృషి చేశారు. ప్రసవం విజయవంతంగా పూర్తయిన తర్వాత, నవజాత శిశువు, తల్లి ఇద్దరూ క్షేమంగా ఉన్నారని నిర్ధారించుకున్నారు. అనంతరం.. వైద్యులను పిలిపించి, వారికి అవసరమైన మెరుగైన వైద్య సేవలను అందించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి రైల్వే సిబ్బంది, వైద్యుల సహకారం ఎంతో కీలకంగా మారింది.

భారతీయ రైల్వేలు దేశవ్యాప్తంగా ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తాయి. ఈ భారీ వ్యవస్థలో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు, సకాలంలో స్పందించి ప్రాణాలను కాపాడటం అనేది అత్యంత కీలకమైన అంశం. 24 గంటల రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ 139 వంటి సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు, ప్రథమ చికిత్స వనరులను మెరుగుపరచడం ద్వారా రైల్వేలు ప్రయాణికులకు మెరుగైన భద్రతను అందించగలవు. ఈ సంఘటనలో చూపిన విధంగా.. సాధారణ పౌరులు కూడా ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ముందుకు రావడం, సామాజిక బాధ్యతను పెంచుతుంది. ఇలాంటి సంఘటనలు రైల్వే ప్రయాణాలను సురక్షితంగా, నమ్మకంగా మార్చడంలో సహాయపడతాయి.

## ఇద్దరు కుమార్తెలను తోసేసి.. కోర్టు భవనంపై నుంచి దూకిన దంపతులు..



**మెదక్ జిల్లా -నవభూమి:** మెదక్ జిల్లా కేంద్రంలో కుటుంబ కలహాలు ఒక దారుణ ఘటనకు దారితీశాయి. ఓ జంట తమ ఇద్దరు చిన్న పిల్లలతో సహా కోర్టు భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఈ విషాదకర సంఘటనలో భార్య రాజమణి ప్రాణాలు కోల్పోగా, భర్త నవీన్‌గౌడ్ తో పాటు ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామాయంపేట మండలం లక్ష్మాపూర్‌కు చెందిన రాజమణి, బాలరాజ్‌గౌడ్ దంపతుల కుమార్తె రమ్య (24) ను ఏడేళ్ల క్రితం సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్‌కు చెందిన నవీన్‌గౌడ్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి రుత్విక, శశ్విక అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నవీన్ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొన్నేళ్లుగా రమ్య, నవీన్‌ల మధ్య తీవ్ర విభేదాలు ఉన్నాయి. ఆరు నెలల క్రితం జరిగిన ఒక గొడవలో రమ్య తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఆ సమయంలో నవీన్, రమ్య నివాసం ఉంటున్న ఇంటిపై బాంబులు వేసి భయాందోళనకు గురిచేశాడు. దీనిపై రమ్య బంధువులు రామాయంపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా, నవీన్‌ను అరెస్టు చేశారు. ఈ కేసులో అతను మూడు నెలలు జైలు జీవితం గడిపాడు.

నవీన్ జైలు నుంచి విడుదలయ్యాక, పెద్దలు జోక్యం చేసుకొని దంపతులకు రాజీ కుదిర్చారు. దీంతో ఇద్దరూ మళ్లీ కలిసి జీవించడం మొదలుపెట్టారు. నవీన్‌పై ఉన్న కేసు విచారణ సందర్భంలో పోలీసులు అతని బైక్, సెల్‌ఫోన్‌ను సీజ్ చేశారు. వాటిని తిరిగి పొందేందుకు అవసరమైన ఉత్తర్వుల కోసం నవీన్ శనివారం సాయంత్రం తన భార్య, పిల్లలతో కలిసి మెదక్ కోర్టుకు వెళ్లాడు. అక్కడ దంపతుల మధ్య మరోసారి తీవ్ర వాగ్వాదాలు చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ వాగ్వాదం తీవ్రస్థాయికి చేరడంతో, వారు ఆగ్రహంతో కోర్టు భవనంపై నుంచి తమ ఇద్దరు పిల్లలను కిందకు తోసి, ఆ తర్వాత వారు కూడా దూకి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు పోలీసులు చెబుతున్నారు. రాత్రి చీకటి పడ్డాక జరిగిన ఈ ఘటనను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, గాయపడిన నవీన్‌తో పాటు పిల్లలిద్దరినీ అత్యవసరంగా హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. మెదక్ సీఐ మహేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికులను అడిగి వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## జులై 1 వరకు తెలంగాణలో భారీ వర్షాలు..

**హైదరాబాద్-నవభూమి:** నైరుతి రుతుపవనాలు, బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జూలై 1 వరకు తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. జూలై 2, 3 తేదీల్లో కూడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నైరుతి రుతుపవనాల విస్తరణతో పాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారత వాతావరణ శాఖ (%×వీణ%) విడుదల చేసిన తాజా నివేదికల ప్రకారం.. జూలై 1వ తేదీ వరకు ఈ వర్షపాతం కొనసాగే అవకాశం ఉంది. అల్పపీడనం క్రమంగా బలహీనపడుతున్నప్పటికీ, దాని ప్రభావం వల్ల ఈ ప్రాంతాల్లో వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో.. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. జూన్ 29న (నేడు) పలుచోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురవవచ్చు. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఈదురుగాలులు గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని కూడా హెచ్చరించారు.

# న్యూస్ ఛానెల్‌పై దాడి..

### మధుసూదనాచారి, బాల్క సుమన్‌పై కేసు



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లోని మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఛానెల్ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఇప్పటికే ఎనిమిది మందిని అరెస్టు చేసిన పోలీసులు.. తాజాగా మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేశారు పోలీసులవు. న్యూస్ ఛానల్‌పై దాడి చేసిన కేసులో ఇప్పటికే బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో పాటు మరికొంత మంది నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనను ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరిగా పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. అయితే దాడి చేసిన తర్వాత బీఆర్ఎస్వీ నాయకులు నేరుగా తెలంగాణ భవన్ వద్దకు చేరుకున్నారని పోలీసులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు పెద్ద ఎత్తున పోలీసులు బలగాలు తెలంగాణ భవన్ వద్దకు చేరుకున్నాయి. వారిని బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. ప్రతిపక్ష పార్టీ కార్యాలయంలోకి సెర్చ్ వారెంట్ లేకుండా ఎలా వస్తారని ప్రశ్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో తెలంగాణ భవన్ వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. మహా న్యూస్ ఛానెల్‌పై దాడి కేసులో నిందితులను అరెస్టు చేయడానికి వెళ్లిన పోలీసుల విధులకు.. బీఆర్ఎస్ నేతలు ఆటంకం కలిగించారని ఆరోపించారు. ఈ క్రమంలో మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. 'మే దాడి చేస్తే వేరేలా ఉంటుంది'ఈ ఘటనపై తాజాగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి స్పందించారు. "ఎల్లో మీడియా"పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ మీడియాను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ క్షమించినప్పటికీ.. తమ పార్టీ కార్యకర్తలు ఆ మీడియా సంస్థలను వదిలిపెట్టబోమని వార్నింగ్ ఇచ్చారు. మహా న్యూస్ ఛానెల్‌పై జరిగింది దాడి కాదని.. అది కేవలం నిరసన మాత్రమేనని స్పష్టం చేశారు. తాము దాడికి పాల్పడితే పరిస్థితులు చాలా భిన్నంగా ఉంటాయని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. జర్నలిస్టులు, మీడియా సంస్థలపై జరిగే దాడులు ప్రజాస్వామ్యంలో ఆందోళన కలిగిస్తున్నాయి. వార్తలు సేకరించి, ప్రసారం చేసే హక్కును కాపాడటం అనేది పౌర సమాజానికి చాలా ముఖ్యం. ఈ దాడి నేపథ్యంలో, మీడియా సంస్థల భద్రత, జర్నలిస్టుల స్వేచ్ఛపై మరోసారి రాష్ట్రవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఈ కేసులో నిందితులందరినీ పోలీసులు చట్టం ముందు నిలబెట్టాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నాయి.

### స్వేచ్ఛకు.. నాకు మధ్య జరిగింది ఇదే..

## 5 పేజీల లేఖ విడుదల చేసిన పూర్ణచందర్




**హైదరాబాద్-నవభూమి:** తెలుగు మీడియా ప్రపంచాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తిన ప్రముఖ న్యూస్ యాంకర్, జర్నలిస్ట్ స్వేచ్ఛ అకాల మరణం కేసు అనూహ్య మలుపు తిరిగింది. స్వేచ్ఛ ఆత్మహత్యకు కారణం పూర్ణచందరే అని ఆమె తండ్రి చేసిన ఆరోపణలకు ప్రతిస్పందనగా, పూర్ణచందర్ ఒక సుదీర్ఘ లేఖను విడుదల చేశారు. ఈ ఐదు పేజీల లేఖలో స్వేచ్ఛతో తనకున్న అనుబంధం, వారి జీవితాల్లో చోటుచేసుకున్న సంఘటనల గురించి వివరించారు. పూర్ణచందర్ తన లేఖలో.. 2009 నుండి స్వేచ్ఛతో తనకు స్నేహం ఉందని తెలిపారు. ఇద్దరూ అనేక వ్యక్తిగత విషయాలను పంచుకునేవారన్నారు. స్వేచ్ఛ తల్లిదండ్రులు జనశక్తి కార్యకర్తలుగా పనిచేస్తూ, ఆరు నెలల వయసులో ఉన్న స్వేచ్ఛను ఆమె అన్న, వదినల సంరక్షణలో వదిలేసి, సంవత్సరానికి ఒకసారి మాత్రమే చూసి వెళ్లేవారని స్వేచ్ఛ తరచుగా తనతో ప్రస్తావించేదని పూర్ణచందర్ పేర్కొన్నారు. స్వేచ్ఛ 2008-2009 మధ్య తన మొదటి వివాహం నుండి విడాకులు తీసుకున్నారని, దురదృష్టవశాత్తు 2016-2017 మధ్యకాలంలో రెండో వివాహానికి కూడా విడాకులు పొందారని.. తన జీవితంలో ఆమె ఎప్పుడూ సంతోషంగా లేదని, ఆ ఆనందాన్ని కేవలం తన వృత్తిలోనే వెతుక్కునేదని పూర్ణచందర్ వివరించారు. 2020 అనంతరం స్వేచ్ఛ తనకు మరింత చేరువైనట్లు పూర్ణచందర్ అంగీకరించారు. తల్లిదండ్రుల మధ్య తరచుగా జరిగే గొడవలు తట్టుకోలేక, రామసాగర్ నుంచి కవాడిగూడకు సొంతంగా ఇల్లు అద్దెకు తీసుకుందని ఆయన పేర్కొన్నారు. 2022లో తన కుమార్తెను కూడా తన వద్దకు తీసుకొచ్చి, ఆమె బాధ్యతలన్నీ తానే చూసుకుంటానని చెప్పినప్పటికీ, తండ్రి స్థానంలో తాను ఆ పాప సంరక్షణ బాధ్యతలు చూసుకున్నానని పూర్ణచందర్ వెల్లడించారు. గత ఏడాది, పాప, స్వేచ్ఛ ఇద్దరూ బాధపడకూడదని రూ. 5 లక్షలు ఖర్చు చేసి పాప మెచ్యూరిటీ ఫంక్షన్ కూడా నిర్వహించామని ఆయన తెలిపారు. అంతేకాకుండా, స్వేచ్ఛ డిప్రెషన్, ఆందోళన, మానసిక ఆవేదనల నుండి బయటపడటానికి అనేకసార్లు ఆసుపత్రికి తీసుకువెళ్ళానని, ఆ రిపోర్ట్స్ అన్నీ తన గదిలో ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. స్వేచ్ఛతో గానీ, ఆమె బిడ్డతో గానీ తనకు ఎలాంటి విభేదాలు లేవని పూర్ణచందర్ స్పష్టం చేశారు. ఆత్మహత్యకు ముందు రోజు రాత్రి స్వేచ్ఛ తండ్రి ఆమె ఇంటికి వచ్చి మాట్లాడిన మాటలు తనను ఎంతగానో బాధించాయని ఆయన పేర్కొన్నారు. తన గురించి చెప్పగానే స్వేచ్ఛ తండ్రి చాలా అవమానకరంగా మాట్లాడారని రాసుకొచ్చారు. 'రెండేళ్లకొకసారి ఇతను మీ అల్లుడు అని చెబితే తలదించుకోవాల్సిన పరిస్థితి వస్తుందని, డబ్బు లేకపోయినా గౌరవాన్ని కోల్పోలేనని' ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యల గురించి స్వేచ్ఛ తనకు చెప్పుకుని కన్నీళ్లు పెట్టుకుందని పూర్ణచందర్ వివరించారు. తాను వారిని ఎలా చూసుకున్నానో స్వేచ్ఛ బంధువులందరికీ తెలుసని, తనను స్వేచ్ఛ భర్తగా భావించి అన్ని సామాజిక మాధ్యమాల్లో స్వేచ్ఛ పూర్ణచందర్ అని రాసుకుందని ఆయన లేఖలో పేర్కొన్నారు.

# ఏపీ బీజేపీ అధ్యక్షుడి ఎంపికకు కసరత్తు

(1వపేజీ తరువాయి)వ్యవహరిస్తున్నారు. మిత్ర పక్షాలతో కలిసి ప్రభుత్వంలో ఉండటం.. భవిష్యత్ రాజకీయాలకు అనుగుణంగా అధ్యక్షుడి పైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త అధ్యక్షుడిగా ఏపీలో మారుతున్న రాజకీయాల వేళ బీజేపీ నాయకత్వం వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. పార్టీ రాష్ట్ర పగ్గాలు ఎవరికి ఇవ్వాలనే దాని పైన పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. అధికారిక ప్రక్రియలో భాగంగా ఈ రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతోంది. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలు అధ్యక్ష పగ్గాలు దక్కించుకునేందుకు తుది ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రోజు ఆదివారం(29వ తేదీ) షెడ్యూల్ విడుదల చేస్తామని, 30న నామినేషన్లు స్వీకరించి అదే రోజు సాయంత్రానికి ఉపసంహరణ గడువు విధించారు. జూలై 1న రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. 2023, జూలైలో రాష్ట్ర బీజేపీ సారథ్యం చేపట్టిన దగ్గుబాటి పురందేశ్వరిని మార్చబోతున్నట్లు ప్రచారం సాగుతుండగా.. ఆమెను కొనసాగించే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. రేసులో ముఖ్యులు ఏపీ నుంచి దాదాపు పది మంది వరకు ఆశావాహులు పార్టీ అధ్యక్షుడి పదవి కోసం పోటీ లో ఉన్నారు. వారిలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థ సారథి, విశాఖకు చెందిన మాజీ ఎమ్మెల్సీ మాధవ్, అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా ప్రచారంలో ఉన్నాయి. బీసీ వర్గానికి బీజేపీ తెలుగు రాష్ట్రాల్లో ప్రాధాన్యత ఇస్తోంది. అయితే.. ఇప్పటికే రాయలసీమకు చెందిన బీసీ నేత సత్య కుమార్ కు మంత్రిని చేసారు. రెండు రాజ్యసభకు సీట్లు కూడా బీసీ(ఆర్. కృష్ణయ్య, పాకా సత్యనారాయణ)లకే ఇచ్చారు. దీంతో.. ఇప్పుడు పార్టీ అధ్యక్ష బాధ్యతలు బీసీ నేతకు ఇస్తారా అనేది సందేహంగా మారుతోంది. కాగా, రాయలసీమకు చెందిన రెడ్డి వర్గానికి అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలనే ఆలోచనలో ఢిల్లీ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఇద్దరిలో ఎవరికి బీసీ నేతకే ఇవ్వాలని పార్టీ నిర్ణయిస్తే ఉత్తరాంధ్ర నుంచి పీవీఎన్ మాధవ్ లాంటి నేతకు అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే పార్టీ ముఖ్యులతో చర్చించి అభిప్రాయాలు తీసుకున్న రాష్ట్ర పార్టీ సహ ఇన్‌చార్జి శివప్రకాశ్‌కు కొందరు ఆశావాహులు తమకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిసింది. రెడ్డి వర్గానికి ఇస్తే.. సీమకు చెందిన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి గత ఎన్నికల్లో రాజంపేట నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆయనకు ఎలాంటి పదవీ దక్కలేదు. వైసీపీ తో కూటమిగా రాజకీయం పోరాటం సాగిస్తున్న వేళ కిరణ్ కుమార్ రెడ్డి కి అవకాశం ఉంటుందనే చర్చ ఉంది. అయితే, పురందేశ్వరి విషయంలో పార్టీ నిర్ణయం ఏంటనేది స్పష్టత రావాల్సి ఉంది. ఢిల్లీ వర్గాల సమాచారం మేరకు... మాజీ సీఎం కిరణ్ కు ఛాన్స్ ఉందని చెబుతున్నారు. దీంతో, ఈ రెండు రోజులు పార్టీ అధ్యక్ష పగ్గాల పైన సస్పెన్స్ కొనసాగనుంది.

# మరో 3 నెలల్లో కర్ణాటక సీఎంగా డీకే?

(1వపేజీ తరువాయి)అన్నారు. అధిష్టానానికి పరిస్థితిపై పూర్తి అవగాహన ఉందని, సరైన సమయంలో డీకేకు అవకాశం కల్పిస్తుందనే నమ్మకం తమకుందని ఆయన పేర్కొన్నారు.



ఈ ఏడాదే డీకే శివకుమార్ సీఎం అవుతారా అని అడగ్గా, "అవును, నేను అదే చెబుతున్నాను. రెండు, మూడు నెలల్లోనే నిర్ణయం వెలువడుతుంది. సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో సంచలన మార్పులు ఉంటాయని కొందరు నేతలు చెబుతున్నది దీని గురించే. నేను దాచిపెట్టి మాట్లాడటం లేదు, నేరుగానే చెబుతున్నాను," అని ఇక్బాల్ స్పష్టం చేశారు.

గతంలో సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న చేసిన "విప్లవాత్మక" మార్పుల వ్యాఖ్యలపై మాట్లాడుతూ, "విప్లవం అంటే అర్థం ఏమిటి? రాజకీయాల్లో మార్పులు రావడం సర్వసాధారణం. అర్హులైన వ్యక్తికి అవకాశం ఇవ్వడాన్ని విప్లవం అని అనలేం. సమయం వచ్చినప్పుడు ఎవరికి బాధ్యతలు అప్పగించాలో అధిష్టానం నిర్ణయిస్తుంది," అని వివరించారు. మరో పార్టీ వచ్చి ప్రభుత్వాన్ని పడగొడితే దాన్ని విప్లవం అనవచ్చని, కానీ ఇప్పుడు అలాంటిదేమీ జరగడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి మెజారిటీతో బలంగా ఉందని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య ఈ వార్తలను కేవలం ఊహాగానాలుగా కొట్టిపారేయడంపై ఇక్బాల్ స్పందిస్తూ, "2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో కూడిన అధిష్టానమే నిర్ణయం తీసుకుంది. ఆ విషయం అందరికీ తెలుసు. తదుపరి నిర్ణయం కూడా వారే తీసుకుంటారు. దాని కోసం వేచి చూడాలి," అని అన్నారు. కాంగ్రెస్‌లో క్రమశిక్షణ, నిబద్ధత ఉన్నాయని, పార్టీలో ఒకే పవర్ సెంటర్ ఉందని, అది అధిష్టానం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కోసం ఎందరో త్యాగాలు చేశారని, ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు రావాలని అందరూ ఆశిస్తున్నారని, అయితే అది విప్లవం కాదని ఆయన పేర్కొన్నారు.

## వైసీపీలో మరో సీనియర్ నేత పెద్దారెడ్డి అరెస్ట్

(1వపేజీ తరువాయి) దనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి కటకటాల వెనక్కి వెళ్లారు. వారంతా విచారణను ఎదుర్కొంటో న్నారు. ఈ పరిస్థితుల మధ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అరెస్ట్ అయ్యారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని నివాసంలో కొద్దిసేపటి కిందటే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను అనంతపురానికి తరలించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డికి జేసీ దివాకర్ రెడ్డి కుటుంబం మధ్య రాజకీయపరమైన గొడవలు ఉన్న విషయం తెలిసిందే. ఎటువంటి పరిస్థితుల్లోనూ కేతిరెడ్డిని తాడిపత్రికి రానివ్వబోనని, ఆయనను కాలుపెట్టనివ్వనని తెలుగుదేశం పార్టీకి చెందిన మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి గతంలో హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించానని హైకోర్టు ఆదేశాల మేరకు తాడిపత్రిలోని తన నివాసానికి వచ్చానని కేతిరెడ్డి పెద్దారెడ్డి వివరించారు. తాను ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. తాడిపత్రిలో ఉండకూడదని పోలీసులు ఆంక్షలు పెట్టారని అన్నారు.

## పాలనలో ఏఐ వినియోగం..?

(1వపేజీ తరువాయి)తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని ప్రతి శాఖలో ఏఐ ఛాంపియన్లు, ఏఐ కేటలిస్టుల పేర్లతో ఏఐపై ఆసక్తి, పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు వారి వివరాలు పంపాలని ఐటీశాఖ ప్రత్యేక సీఎస్‌సంజయ్‌కుమార్‌ఇటీవల అన్ని శాఖలకు లేఖలు రాశారు. వీరి ద్వారా ఏఐ వినియోగించి పాలన సాగించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. అలా ప్రతి శాఖ నుంచి ఎంపిక చేసిన సిబ్బందిని అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ అయిన వాధ్వాని ఫౌండేషన్ తో కలిసి ఏఐపై శిక్షణ ఇచ్చి ఏఏఐతో పాలన బాధ్యతలను అప్పగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చిన్న చిన్న సంస్థలు ఏఐ(%ూ×%)ను ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయి. అంతేకాక రానున్న రోజుల్లో ఏఐ వినియోగం మరింతగా పెరగనుంది. ఈ క్రమంలో ఏఐను పాలనలో విస్తృతంగా వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇటీవల ఏఐ వినియోగంపై అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులతో మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు వివిధ శాఖలకు నేతృత్వం వహిస్తున్న ఐఏఎస్, ఐపీఎస్‌లు హాజరయ్యారు. పాలనలో ఏఐపై విధివిధానాలను చర్చించారు. ఈ మేరకు వీలైనంత త్వరగా ఏఐ వినియోగాన్ని పాలనలో చొప్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## లొంగిపోయిన పూర్ణచందర్

(1వపేజీ తరువాయి) లొంగిపోవడం తెలిసిందే. దాంతో, పోలీసులు నేడు అతడిని జడ్జి ముందు హాజరుపరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి, పూర్ణచందర్ కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. స్వేచ్ఛ, పూర్ణచందర్ వారం రోజుల క్రితం ఇద్దరూ కలిసి అరుణాచలం వెళ్లి, మూడు రోజుల క్రితమే నగరానికి తిరిగి వచ్చినట్టు తెలుస్తోంది. కాగా ఈ వ్యవహారంలో ఓ రాజకీయ నేత ప్రమేయం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ కేసులో పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

న్యూస్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ.. పూర్ణచందర్ తో కొన్నాళ్లుగా సహజీవనం చేస్తోంది. ఈ క్రమంలో తన నివాసంలో ఫ్యాన్ కు ఉరేసుకుని విగతజీవురాలిగా కనిపించింది. స్వేచ్ఛకు ఓ కుమార్తె ఉంది. ఈ నేపథ్యంలోనే పూర్ణ చందర్ కన్ఫెషన్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఆ స్టేట్‌మెంట్‌లో జోగినిపల్లి సంతోష్ రావు పేరు చెప్పినట్లు తెలుస్తోంది. తనకు సంబంధించిన అన్ని విషయాలు సంతోష్ రావుకు తెలుసని పూర్ణ చందర్ చెప్పాడు. భర్తతో విడాకులు తీసుకోమని స్వేచ్ఛకు చెప్పింది కూడా అతడే.

## భద్రాచలం ఆదివాసి మహిళలపై ప్రధాని ప్రశంసలు

(1వపేజీ తరువాయి) రేడియోలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భారత్ ట్రకోమా రహిత దేశంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన విషయాన్ని ప్రధాని గుర్తుచేశారు. అదేవిధంగా యోగా డే గురించి కూడా ఆయన ప్రస్తావించారు. యోగాలో డే లో లక్షలమంది పాల్గొన్నారని చెప్పారు. అదేవిధంగా 1975లో నాటి ప్రధాని దేశంలో ఎమర్జెన్సీ విధించిన విషయాన్ని కూడా ప్రధాని ప్రస్తావించారు. ఎమర్జెన్సీపై నాడు మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్ రామ్ లాంటి నేతలు చేసిన ప్రసంగాలను వినిపించారు. మేఘాలయ ఎరీసిల్క్‌కు జీఐ ట్యాగ్ లభించిందని చెప్పారు. పురుగులను చంపకుండా వస్త్రాన్ని తయారు చేయడం దాని ప్రత్యేకత అని చెప్పారు.

## ఎమ్మెల్యేలపై సీఎం గుస్సా

(1వపేజీ తరువాయి) ఎమ్మెల్యేలు నాన్ సీరియస్‌గా ఉన్నారంటూ చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికే రానివారు.. మీ నియోజకవర్గాల్లో ఏం పని చేస్తారని టీడీపీ అధినేత ప్రశ్నించారు. సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ క్యాంపెయిన్ కారణంగా ప్రభుత్వ సమీక్షల నుంచి మంత్రులకు వెసులుబాటు ఉంటుందన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంటింటికి ప్రచారం చేయాలంటూ సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## నేడు తాడేపల్లికి జగన్

**అమరావతి-నవభూమి:** వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు బెంగళూరు నుంచి తాడేపల్లికి రానున్నారు. ఆయన సాయంత్రం 4.50 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి రాత్రి 7.10 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా తాడేపల్లిలోని నివాసానికి రాత్రి 7.40 గంటలకు చేరుకుంటారు.

సింగయ్య మృతికి సంబంధించిన కేసులో వైఎస్ జగన్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై రేపు ఏపీ హైకోర్టులో విచారణ జరగనుంది. ఈ కేసులో పిటిషనర్‌పై తదుపరి చర్యలు తీసుకోవద్దంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

గత విచారణ సందర్భంలో జగన్‌తో పాటు ఇతర వైకాపా నేతలను ఎఫ్ఐఆర్‌లో చేర్చడంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో రేపు వెలువడే ఉత్తర్వులపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో రేపు వైఎస్ జగన్ తాడేపల్లిలో ముఖ్య నేతలతో సమావేశమయ్యే అవకాశం ఉందని సమాచారం.

## నవజాతీయం

# రెండు మూడు నెలల్లో సీఎం మార్పు.. సంచలన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే..!



**కర్నాటక-నవభూమి:** కర్నాటక కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు దుమారాన్ని రేపుతున్నాయి. త్వరలోనే ముఖ్యమంత్రిని మారుస్తారని.. శివకుమార్‌కు సీఎంగా అవకాశం దగ్గబోతుందని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన వ్యాఖ్యలతో కర్నాటకలో రాజకీయాలు వేడెక్కాయి. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుగా పేరున్న ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. డీకే రాబోయే రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లభిస్తుందని తెలిపారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్రంలో 'విప్లవాత్మక' రాజకీయ పరిణామాలుంటాయన్న సహకార మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. తాజాగా ఇక్బాల్ మాట్లాడుతూ 'ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మన (కాంగ్రెస్) బలం ఏంటో మీ అందరికీ తెలుసు. విజయం సాధించడానికి ఎవరు పోరాటం, కృషి చేశారో.. తన శక్తిని ధారపోశారో అందరికీ తెలుసు, ఆయన (డీకే) వ్యూహం, ఆయన పనులన్నీ చరిత్రగా మారాయన్నారు. డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందా? అని రామనగరంలో విలేకరులు ప్రశ్నించగా.. తాను ఊహాగానాలు నమ్మనని.. హైకమాండ్ పరిస్థితి గురించి తెలుసుకుని సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుని ఆయనకు అవకాశం ఇస్తుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. సెప్టెంబర్ తర్వాత విప్లవాత్మక రాజకీయ పరిణామాలుంటాయని నేతలు మాట్లాడుతున్నది దీని గురించేనని.. రెండు, మూడు నెలల్లో నిర్ణయం

# ఎయిరిండియా విమాన ప్రమాదంలో కుట్రకోణంపై దర్యాప్తు



**గుజరాత్-నవభూమి:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం పై పలు కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, అందులో దురుద్దేశపూరిత కుట్ర అనుమానాన్ని కూడా పరిశీలిస్తున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ ప్రకటించారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన 171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ టేకాఫ్ అయిన కాసేపటికే కూలిపోయింది. ఈ ఘటనలో మొత్తం 274 మంది (విమానంలోని 242 మంది, అది కూలిపోయిన మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంలోని 32 మంది) ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం తర్వాత భారీగా మంటలు చెలరేగడంతో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. దీంతో డీఎన్ఏ పరీక్షల ద్వారా ఇప్పటి వరకూ 260 మందిని గుర్తించారు. ఈ దుర్ఘటనలో ఒక్కడు మాత్రం మృత్యుంజయుడిగా బయటపడ్డాడు.

ప్రమాద కారణాన్ని వివరించే బ్లాక్ బాక్స్ (ఎయిర్‌క్రాఫ్ట్ డేటా, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌తో కూడిన కీలక పరికరం) విమాన ప్రమా దర్యాప్తు బృందం ను స్వాధీనం చేసుకుంది. ఈ బ్లాక్ బాక్స్‌ను డేటా విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతారనే వార్తలపై కూడా కేంద్ర మంత్రి క్లారిటీ ఇచ్చారు. విదేశాలకు పంపే ప్రసక్తి లేదని, భారత్‌లోనే బ్లాక్ బాక్స్ డేటా విశ్లేషణ జరుగుతుందన్నారు. విమానం టేకా ఫ్ అయిన వెంటనే అత్యవసర పరిస్థితిని తెలియజేసే మేడే (%మీఖఎఖఎ%) సంకేతాన్ని పైలట్ పంపిన సంగతి తెలిసిందే. అయితే, రెండు ఇంజిన్లు ఒక్కసారిగా ఆగిపోవడం అత్యంత అరుదైన ఘటన అని మంత్రి చెప్పారు.'ఇంజిన్ ఫెయిల్యూర్, ఇంధన సరఫరా లోపం లేదా ఇతర సాంకేతిక కారణాలవల్ల ఈ ఘటన జరిగిందో నివేదిక ద్వారా తెలుస్తుంది. నివేదిక మూడు నెలల్లో రానుంది' అని అన్నారు. "»%AI% 171 ప్రమాదం తరువాత అన్ని డ్రీమ్‌లైనర్ విమానాలను పరిశీలించింది.. ఎటువంటి లోపాలు లేవని తేలింది... ఇది ఒక అత్యంత అరుదైన ఘటన' అని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రయాణికులలో గల భయాలు తగ్గాయని కూడా ఆయన పేర్కొన్నారు. కాగా, ప్రమాదంపై దర్యాప్తునకు ఐక్యరాజ్యసమితి సహాయం చేయడానికి ముందుకు రాగా.. కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది.

డీజీసీఏలో 419 టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, త్వరలో నియామక ప్రక్రియ ప్రారంభమవుతుందని మంత్రి మురళీధర్ చెప్పారు. ప్రైవేట్ ఎయిర్‌లైన్లు తమ ఇష్టానుసారంగా నియామకాలు చేపట్టలేవని, %ణ+జూ% అనుమతి తప్పనిసరని స్పష్టం చేశారు. పైలట్లతో ఎక్కువ గంటలు పని చేయిస్తున్నారనే ఫిర్యాదులపై పౌర విమానయాన మంత్రిత్వశాఖను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.దేశంలోని కొన్ని ఎయిర్‌పోర్టుల్లో ఉడాన్ యాత్రి కేఫేలు ఏర్పాటు చేశారు. వీటిలో రూ.10లకు వాటర్ బాటిల్, రూ.20లకు టీ లేదా సమోసా అందజేస్తున్నారని వివరించారు. వీటిని ఎక్కువ సంఖ్యలో ఎయిర్‌పోర్టులకు విస్తరించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

## తొక్కిసలాట మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం.. ప్రకటించిన ఒడిశా సీఎం



**ఒడిశా -నవభూమి:** పూరీ జగన్నాథస్వామి రథయాత్రలో జరిగిన తొక్కిసలాట మృతులకు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ యాదవ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున చెల్లించనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.దీనికి సంబంధించి ఒడిశా సీఎంవో ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పూరీ జగన్నాథ రథయాత్రను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో దురదృష్టవశాత్తు తొక్కిసలాట జరిగిందని సీఎం వెల్లడించారు. ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు. రథయాత్రలో అపశృతి చోటుచేసుకున్నందుకు ఒడిశా సీఎం భక్తులకు క్షమాపణలు చెప్పారు.కాగా తొక్కిసలాటలో మొత్తం ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పలువురికి గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో తొక్కిసలాటకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం మోహన్ చరణ్ అధికారులను ఆదేశించారు.

## పెళ్లి కోసం అమెరికా వెళ్లి.. భారతీయ మహిళ అదృశ్యం



**వాషింగ్టన్-నవభూమి:** పెద్దలు కుదిర్చిన పెళ్లి కోసం అమెరికా వెళ్లిన భారతీయ మహిళ అదృశ్యమైంది. (%×అఎఖుఅ షీఎఖఅ ఋఅఅంష్ట్రవం ఱఅ ఖూ%) దీంతో అమెరికా పోలీసులు ఆమె కోసం వెతుకుతున్నారు. భారత్‌లోని ఆ మహిళ కుటుంబ సభ్యులను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌కు చెందిన 24 ఏళ్ల సిమ్రాన్ జూన్ 20న అమెరికా చేరుకున్నది. పెద్దలు కుదిర్చిన వివాహం కోసం ఆ దేశానికి వచ్చినట్లు అమెరికా అధికారులకు తెలియజేసింది.కాగా, అమెరికా వచ్చిన కొన్ని రోజులకే సిమ్రాన్ అదృశ్యమైనట్లు న్యూజెర్సీ అధికారులు తెలిపారు. జూన్ 25న ఆమె చివరిసారి కనిపించిన ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించినట్లు చెప్పారు. మొబైల్ ఫోన్ చూస్తున్న ఆమెలో ఎలాంటి ఆందోళన కనిపించలేదని అన్నారు.మరోవైపు కుదిర్చిన పెళ్లి కోసం కాకుండా ఫ్రీగా ట్రావెల్ చేసేందుకు సిమ్రాన్ అమెరికా వచ్చి ఉంటుందని అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. సిమ్రాన్ ఇంగ్లీష్ మాట్లాడలేదని, అమెరికాలో ఆమెకు బంధువులు ఎవరూ లేరని తెలిపారు. భారత్‌లోని ఆమె బంధువులను సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేదన్నారు. సిమ్రాన్ రూపురేఖలు, మిస్సింగ్‌కు ముందు ఆమె ధరించిన దుస్తులు, ఇతర వివరాలను వెల్లడించారు. ఆమె ఆచూకీ గురించి ఎవరికైనా తెలిస్తే సమాచారం ఇవ్వాలని లిండెన్‌వోల్డ్ పోలీస్ డిటెక్టివ్ జో టోమసెట్టి కోరారు.

## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. చార్‌ధామ్ యాత్ర 24గంటలు నిలిపివేత..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో చార్‌ధామ్ యాత్రను 24గంటలు నిలిపివేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గత కొద్దిరోజులుగా ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. ఉత్తరకాశీలో వర్షం బీభత్సం సృష్టించింది. కుండపోత వర్షానికి అనేక చోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. డెహ్రాడూన్ వాతావరణ కేంద్రం జారీ చేసిన భారీ వర్ష హెచ్చరికల నేపథ్యంలో గర్వాల్ కమిషనర్ సూచనల మేరకు చార్‌ధామ్ యాత్రను రాబోయే 24 గంటలు నిలిపివేసినట్లు జిల్లా మేజిస్ట్రేట్ ప్రశాంత్ కుమార్ ఆర్య తెలిపారు. జిల్లాలోని యాత్రికులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని పోలీసులకు, ఎస్‌డీఎంకు సూచించారు.

డెహ్రాడూన్ వాతావరణ శాఖ జారీ చేసిన బులెటిన్ ప్రకారం.. డెహ్రాడూన్, తెహ్రీ, పౌరి, హరిద్వార్, చంపావత్, నైనిటాల్, ఉధమ్ సింగ్ నగర్‌లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని అంచనా వేసింది. హిమాలయ రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో చాలా చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నది. డెహ్రాడూన్, తెహ్రీ, పౌరి, హరిద్వార్, నైనిటాల్, చంపావత్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా. ఈ క్రమంలో చాలా ప్రాంతాలకు వాతావరణశాఖ రెడ్ అలెర్ట్‌ని జారీ చేసింది. రాష్ట్రంలోని బాగేశ్వర్ జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయగా.. ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో భారీ వర్షం మరియు మెరుపులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తరకాశి జిల్లాలోని బార్కోట్-యమునోత్రి రహదారిపై సిలాయ్ బాండ్ క్లౌడ్ బరస్ట్ కారణంగా కుంభవృష్టి కురిసింది.ఇప్పటి వరకు తొమ్మిది రోడ్డు నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. వరద నేపథ్యంలు యమునోత్రి జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఎన్‌హెచ్ బార్కోట్ వద్ద అధికారులను అప్రమత్తం చేశారు. అయితే, కేదార్‌నాథ్ యాత్రలో కీలకమైన మార్గమైన రుద్రప్రయాగ్‌లోని సోన్‌ప్రయాగ్-ముంకటియా రహదారి కొండచరియలు విరిగిపడడం కారణంగా మూసివేశారు. భద్రత దృష్ట్యా సోన్‌ప్రయాగ్, గౌరికుండ్ వద్ద యాత్రికుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. చమోలి, పౌరి, డెహ్రాడూన్, రుద్రప్రయాగ్, ఇతర జిల్లాలతో సహా అనేక జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. నదులు ప్రమాదకరంగా ఒడ్డున ఉప్పొంగుతుండగా.. నది ఒడ్డున నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పరిపాలన తాజా హెచ్చరిక జారీ చేసింది.

# సైనిక కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి



**న్యూఢిల్లీ-నవభూమి:** అఫ్గన్ సరిహద్దుల్లోని పాకిస్థాన్ ఖైబర్ పఖ్తూంఖ్వా ప్రావిన్సుల్లో శనివారం (జూన్ 28న) సైనిక కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఆత్మాహుతి దాడి వెనుక భారత్ హస్తం ఉందంటూ దాయాది ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలపై భారత్ తీవ్రంగా స్పందించింది. దీనిపై తాజాగా ప్రకటన విడుదల చేసిన విదేశాంగ మంత్రిత్వ శాఖ (%వీజూూ%) జూన్ 28న జరిగిన ఆత్మాహుతి బాంబు దాడికి భారత్ కారణమని పాకిస్థాన్ ఆర్మీ చేసిన ఆరోపణలను పూర్తిగా ఖండించింది.

"వజీరిస్థాన్ దాడికి భారత్‌ను బాధ్యుల్ని చేస్తూ పాక్ ఆర్మీ చేసిన అధికార ప్రకటనను మేము చూశాం. అలాంటి ఆరోపణను మేము ముక్తకంఠంతో తిరస్కరిస్తున్నాం" విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ ఎక్స్ (ట్విట్టర్)లో పేర్కొన్నారు.ఖైబర్ పఖ్తూంఖ్వా రాష్ట్రంలోని ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో ఓ ఆత్మాహుతి బాంబర్ పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో పాక్ ఆర్మీ కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. ఈ దాడిలో 13 మంది పాక్ సైనికులు సహా 16 మంది మృతిచెందారు. అలాగే, 10 సైనికులు, 19 పౌరులు గాయపడినట్లు స్థానిక ప్రభుత్వ అధికారి తెలిపారు. ఈ దాడికి 'ఫిత్నా-అల్-ఖవారిజ్' అనే ఉగ్రవాద గ్రూప్ బాధ్యత వహించినట్టు పాక్ మీడియా వెల్లడించింది. ఇటీవలే దక్షిణ వజీరిస్థాన్‌లో ఉగ్రవాదులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు పాక్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 11 మంది ఉగ్రవాదులు మృతి చెందారు. తాజా బాంబు దాడికి ఇంకా ఏ ఉగ్రవాద సంస్థ స్పష్టంగా బాధ్యత వహించలేదు. ఇక, పాక్‌లో ఉగ్రదాడులు సర్వసాధారణంగా మారాయి. ముఖ్యంగా అఫ్గన్ సరిహద్దుల్లో తెహ్రిక్ తాలిబన్ల నుంచి పాక్ సైన్యం ముప్పును ఎదుర్కొంటోంది. కాగా, అంతర్గత సమస్యలతో సతమతమవుతోన్న పాకిస్థాన్ పాలకులకు.. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోడానికి ఇటువంటి చవకబారు ఆరోపణలు చేయడం ఫ్యాషన్‌గా మారిపోయింది. ఇటీవల బలూచీస్థాన్‌లో జరుగుతోన్న వరుస ఉగ్రదాడుల వెనుక భారత్ హస్తం ఉందని, బలోచ్ ఉద్యమానికి న్యూఢిల్లీ నుంచి నిధులు, ఆయుధాలు అందుతున్నాయని ఇస్లామాబాద్ ఆరోపణలు చేయడం.. వీటిని భారత్ ఖండించడం జరుగుతోంది. తాజాగా దాడికి భారత్‌తో లింకులు పెట్టి.. తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్.. దీని నుంచి అంతర్జాతీయ దృష్టి మరల్చేందుకు భారత్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటోంది. ఈ ఏడాది మార్చిలో పాక్ సైన్యం, వారి కుటుంబాలు ప్రయాణిస్తోన్న రైలును వేర్పాటు వాద గ్రూప్ బలోచ్ లిబరేషన్ ఆర్మీ హైజాక్ చేసింది. దీనిని కూడా భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసింది పాకిస్తాన్. ఈ ఆరోపణలను భారత ప్రభుత్వం తోసిపుచ్చి.. పాక్ ఆరోపణలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

## పూరీలో తొక్కిసలాట.. డీఎం, ఎస్పీపై బదిలీ వేటు వేసిన ప్రభుత్వం..!



**ఒడిశా -నవభూమి:** పూరీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిలాట ఘటన నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసింది. నిర్లక్ష్యంగా వ్యవహారించినందుకు అధికారులపై సీఎం మోహన్ చరణ్ మాఝీ కఠిన చర్యలు తీసుకున్నారు. పూరీ జిల్లా కలెక్టర్‌తో పాటు ఎస్పీని బదిలీ చేశారు. ఈ మేరకు సీఎంవో ఓ ప్రకటన విడుదల చేసింది. పూరీ కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వైన్, ఎస్పీ వినీత్ అగర్వాల్‌లపై బదిలీ వేటు వేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు డీసీపీ విష్ణు పాటి, కమాండెంట్ అజయ్ పాధిలను సస్పెండ్ చేశారు. పూరి జిల్లా కొత్త కలెక్టర్‌గా చంచల్ రాణాను, కొత్త ఎస్పీగా పినాక్ మిశ్రాను ప్రభుత్వం నియమించింది. డెవలప్‌మెంట్ కమిషనర్ పర్యవేక్షణలో ఘటనపై విచారణకు సీఎం మాఝీ ఆదేశించారు. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. మరణించిన ప్రతి భక్తుడి కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు సీఎం ప్రకటించారు.డెవలప్‌మెంట్ కమిషనర్ పర్యవేక్షణలో వివరణాత్మక పరిపాలనా విచారణకు సీఎం ఆదేశించారు. దాంతో పాటు ఈ సంఘటనకు ముఖ్యమంత్రి భక్తులందరికీ క్షమాపణలు చెప్పారు. జగన్నాథ భక్తులందరికీ ప్రభుత్వం తరఫున క్షమాపణలు చెబున్నానన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదం నుంచి కోలుకునే శక్తిని ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఇదిలా ఉండగా.. పూరీలోని గుండిచా ఆలయ సమీపంలో ఆదివారం ఉదయం తొక్కిసలాట జరగడంతో ముగ్గురు భక్తులు మరణించగా.. మరో 50 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతులను బోలాఘర్ నివాసి బసంతి సాహు, బలిపట్న నివాసితులు ప్రేమకాంత్ మొహంతి, ప్రవతి దాస్‌గా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం పంపారు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

# పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట..



**ఒడిశా-నవభూమి:** ఒడిశాలోని పూరీలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రలో విషాదం చోటుచేసుకుంది. రథయాత్రలో తొక్కిసలాట చోటుచేసుకుని ముగ్గురు భక్తులు మృతి చెందగా, మరో 10 మందికి తీవ్ర గాయాలుయ్యాయి. మృతుల్లో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. మృతులను ఒడిశాలోని ఖుర్దా జిల్లాకు చెందిన ప్రభాతి దాస్, బసంతీ సాహూ, ప్రేమకాంత్ మహాంతి (70 ఏళ్లు) గుర్తించారు. ఆదివారం తెల్లవారు జామున 4:30 గంటల సమయంలో, జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవిల రథాలు గుండిచా ఆలయం దగ్గరకు చేరుకున్నాయి. ఈ సమయంలో రథాలపై ఉన్న దేవతా మూర్తుల దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు ఎగబడ్డారు. రథాలు సమీపానికి వచ్చిన వేళ, తోపులాట జరగడంతో కొంతమంది పడిపోయి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. భక్తుల నియంత్రణకు పోలీసుల సరైన ఏర్పాట్లు చేయలేదనే ఆరోపణలు వస్తున్నారు.. గాయపడినవారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. జగన్నాథ రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ శంకర్ స్వైన్ స్పందించారు. ముగ్గురు చనిపోయారని, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం పంపినట్లు ఆయన తెలిపారు. మరణానికి గల కారణం వైద్య పరీక్ష అనంతరం వెల్లడవుతుందని ఆయన పేర్కొన్నారు."రథయాత్రకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాం. అయితే అనూహ్యంగా భక్తులు నియంత్రణ కోల్పోవడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది' అని కలెక్టర్ వివరించారు. అటు, తొక్కిసలాట ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ స్పందించారు. "ఇది ఒక భయంకరమైన ఘటన. ఇప్పుడు మనం చేయగలిగింది ఒక్కటే బాధితుల కోసం ప్రార్థించటం. ఈ పవిత్ర ఉత్సవ ప్రతిష్ఠను మసకబార్చిన వారిని ఆ జగన్నాథుడు క్షమించాలి" అని పరోక్షంగా బీజేపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. ఇక, శుక్రవారం రోజున కూడా అధిక వేడితో 600 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.ఈ వ్యాఖ్యలపై ఒడిశా న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ స్పందిస్తూ.. నేరుగా పట్నాయక్ పేరు ప్రస్తావించకపోయినా, బీజేపీ నాయకులపై రాజకీయ ఆరోపణలు చేశారు. 'గతంలో బీజేపీడ ప్రభుత్వం కూడా పలు తప్పిదాలు చేసింది. జగన్నాథ స్వామిని అవమానించిందన్న ఆరోపణలు ఉన్నాయి. 1977 నుంచి రథాలు ఎప్పుడూ రెండో రోజు గుండిచా ఆలయానికి చేరేవి. కానీ ఈసారే ఆలస్యం జరగలేదు' అని అని కౌంటర్ ఇచ్చారు. పూరీ క్షేత్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది సూర్యాస్తమయం తర్వాత జగన్నాథుడి రథం కదిలింది. దీనిపై భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆధ్యాత్మికం గానూ.. చారిత్రకంగానూ ఎంతో విశిష్ట కలిగింది పూరీ జగన్నాథ ఆలయం. పూరీలో ఏటా జరిగే రథయాత్రకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్ర దేవిలను రథాలలో ఊరేగిస్తూ పెంచిన తల్లి గుండిచా ఆలయానికి తీసుకెళ్లే ఈ ఉత్సవం ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యమైనది. ఈ ఏడాది రథయాత్రకు 13 లక్షల మంది భక్తులు హాజరైనట్టు అంచనా.

## పూరీలో తొక్కిసలాట.. డీఎం, ఎస్పీపై బదిలీ వేటు వేసిన ప్రభుత్వం..!



**న్యూఢిల్లీ-నవభూమి:** పూరీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిలాట ఘటన నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసింది. నిర్లక్ష్యంగా వ్యవహారించినందుకు అధికారులపై సీఎం మోహన్ చరణ్ మాఝీ కఠిన చర్యలు తీసుకున్నారు. పూరీ జిల్లా కలెక్టర్‌తో పాటు ఎస్పీని బదిలీ చేశారు. ఈ మేరకు సీఎంవో ఓ ప్రకటన విడుదల చేసింది. పూరీ కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వైన్, ఎస్పీ వినీత్ అగర్వాల్‌లపై బదిలీ వేటు వేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు డీసీపీ విష్ణు పాటి, కమాండెంట్ అజయ్ పాధిలను సస్పెండ్ చేశారు. పూరి జిల్లా కొత్త కలెక్టర్‌గా చంచల్ రాణాను, కొత్త ఎస్పీగా పినాక్ మిశ్రాను ప్రభుత్వం నియమించింది. డెవలప్‌మెంట్ కమిషనర్ పర్యవేక్షణలో ఘటనపై విచారణకు సీఎం మాఝీ ఆదేశించారు. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. మరణించిన ప్రతి భక్తుడి కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు సీఎం ప్రకటించారు.డెవలప్‌మెంట్ కమిషనర్ పర్యవేక్షణలో వివరణాత్మక పరిపాలనా విచారణకు సీఎం ఆదేశించారు. దాంతో పాటు ఈ సంఘటనకు ముఖ్యమంత్రి భక్తులందరికీ క్షమాపణలు చెప్పారు. జగన్నాథ భక్తులందరికీ ప్రభుత్వం తరఫున క్షమాపణలు చెబున్నానన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదం నుంచి కోలుకునే శక్తిని ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఇదిలా ఉండగా.. పూరీలోని గుండిచా ఆలయ సమీపంలో ఆదివారం ఉదయం తొక్కిసలాట జరగడంతో ముగ్గురు భక్తులు మరణించగా.. మరో 50 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతులను బోలాఘర్ నివాసి బసంతి సాహు, బలిపట్న నివాసితులు ప్రేమకాంత్ మొహంతి, ప్రవతి దాస్‌గా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం పంపారు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

## జాబ్ ఇప్పిస్తానని అత్యాచారం.. 'పద్మశ్రీ' గ్రహీతపై సంచలన ఆరోపణలు



**పశ్చిమ బెంగాల్-నవభూమి:** పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల ఓ 24 ఏళ్ల న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. లా కాలేజీలోనే ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారానిక ఒడిగట్టారు. ఈ దారుణానికి పాల్పడ్డ ముగ్గురు నిందితులను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ ఘటన మరువకముందే బెంగాల్‌లో మరో సంచలన ఘటన జరిగింది. ఓ మహిళ.. పద్మశ్రీ గ్రహీతపై అత్యాచార అరోపణలు చేసింది. ఉద్యోగం ఇప్పిస్తానని తనపై అఘాయిత్యానికి ఒడిగట్టారని పేర్కొంది. ఇప్పుడీ విషయం పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర దుమారం రేపింది.పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక మహిళ.. ప్రముఖ సన్యాసి, ఈ ఏడాది పద్మశ్రీ అవార్డు అందుకున్న స్వామి ప్రదీప్తానంద (కార్తీక్ మహారాజ్)పై అత్యాతారం ఆరోపణలు చేసింది. ఈ మేరకు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. భారత్ సేవాశ్రమ్ సంఘానికి అనుబంధంగా ఉన్న బెల్డంగా యూనిట్‌లో కార్తీక్ మహారాజ్ కార్యదర్శిగా ఉన్నారు. అయితే, అదే ఆశ్రమానికి చెందిన ఆదివాసి అబాసిక్ బాలికా విద్యాలయంలో.. ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చి.. 2013 జనవరలో తనపై పలుమార్లు కార్తీక్ మహారాజ్ అత్యాచారం చేశారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది."పాఠశాల హాస్టల్‌లోనే నాకు వసతి కల్పించి, ఐదో అంతస్తులోని ఒక గదిలో దాదాపు ప్రతిరోజు లైంగిక దాడికి పాల్పడేవారు. అయితే ఆ తర్వాత కూడా ఓసారి ఆశ్రమానికి పిలిపించి.. ఐదు రోజులు ఉండమన్నారు . ఆపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఇంటికి తిరిగి వెళ్లమని, నెల నెల డబ్బులు పంపిస్తానని కార్తీక్ మహారాజ్ చెప్పారు" అని బాధితురాలు ఆరోపించింది. కాగా, వీరిద్దరికి 2012లో పరిచయం ఏర్పడినట్లు సమాచారం.బలవంతంగా గర్భస్రావం 2013లో తాను గర్భం దాల్చినప్పుడు.. మహారాజ్, ఆశ్రమంలోని సిబ్బంది కలిసి బెర్హంపూర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి బలవంతంగా గర్భస్రావం చేయించారని బాధితురాలు ఫిర్యాదులో చెప్పింది. తాను అభ్యంతరం చెప్పినా బెదిరించి ఈ పని చేయించారని బాధితురాలు ఆరోపించింది."ఉద్యోగం వస్తుందనే ఆశతో నేను చాలా కాలం వేచి చూశాను. ఈ క్రమంలో ముర్షిదాబాద్‌లోని వివిధ ఆశ్రమ బ్రాంచ్‌ల్లో కూడా తనపై లైంగిక దాడులు జరిగాయి. దీని కారణంగా నేను మానసికంగా కుంగిపోయాను. ఈ నేపథ్యంలో జూన్ 12న నేను కార్తీక మహారాజ్‌ను కలిశాను. జూ 13న బర్హంపుర్‌లోని ఓ ప్రాంతంలోని నన్ను వెయిట్ చేయాలని, ఇద్దరు వ్యక్తులు తనను తీసుకెళ్లడానికి వస్తారని చెప్పారు. అనంతరం నేను.. వారు తెచ్చిన వాహనంలో కూర్చున్నాక.. నన్ను దుర్భాషలాడారు. కార్తీక్ మహారాజ్‌తో మరోసారి కంటాక్ట్ కాకూడదని హెచ్చరించారు. అనంతరం వాహనంలోంచి నన్ను తోసేశారు." అని వివరించింది. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.స్వామి ప్రదీప్తానంద ఈ ఆరోపణలను ఖండించారు. తన పేరు, ప్రతిష్టలను దెబ్బతీయడానికి జరుగుతున్న కుట్ర ఇదని ఆయన అన్నారు. ఆశ్రమంలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది, శిష్యురాళ్లను అడిగితే నిజం తెలుస్తుందని, తమ ఆశ్రమంలో మహిళలను

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్ సోమవారం 30 । జూన్ । 2025



## రెండో పెళ్లి చేసుకున్న బీజేపీ మాజీ ఎమ్మెల్యే.. పార్టీ నుంచి బహిష్కరణ



డెహ్రాడూన్-నవభూమి:బీజేపీ మాజీ ఎమ్మెల్యే రెండో వివాహం చేసుకున్నారు. మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే మరో మహిళను పెళ్లాడారు.దీంతో బహుభార్యత్వానికి వ్యతిరేకంగా అమలు చేసిన యూనిఫాం సివిల్ కోడ్‌ను ఆయన ఉల్లంఘించడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ నుంచి ఆయనను బహిష్కరించింది. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌లో ఈ సంఘటన జరిగింది. హరిద్వార్‌లోని జ్వాలాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సురేష్ రాథోడ్ రెండో పెళ్లి చేసుకున్నారు. సహరాన్‌పూర్‌కు చెందిన నటి ఊర్మిళా సనావర్‌ను తన రెండవ భార్యగా ఆయన పరిచయం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.%కాగా, ఈ ఏడాది జనవరిలో బహుభార్యత్వానికి వ్యతిరేకంగా యూనిఫాం సివిల్ కోడ్‌ను ఉత్తరాఖండ్‌లోని బీజేపీ ప్రభుత్వం అమలు చేసింది. అయితే మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే బీజేపీ నేత సురేష్ రాథోడ్ రెండో పెళ్లి చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. 'బీజేపీ తన సొంత నాయకులపై చట్టాన్ని అమలు చేయడం లేదు. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా యూసీసీని ఒక ఆయుధంగా మాత్రమే ఉపయోగిస్తోంది' అని కాంగ్రెస్ ఆరోపించింది.మరోవైపు ఈ విమర్శలపై బీజేపీ స్పందించింది. రెండో పెళ్లి చేసుకున్న సురేష్ రాథోడ్‌కు నోటీస్ జారీ చేసింది. ఆయన వివరణతో బీజేపీ నాయకత్వం సంతృప్తి చెందలేదని తెలిపింది. 'మీరు పార్టీ క్రమశిక్షణ, సామాజిక ప్రవర్తన నిబంధనలను నిరంతరం ఉల్లంఘించారు.

## ఈగిల్ గ్రూప్: జనరల్ ఎలక్షన్‌లో జన ఆందోళన


భారతదేశంలో ఎన్నికల సంఘాన్ని రాజ్యాంగంలో ప్రత్యేక స్థానం కలిగిన అధికారం%-%నియంత్రణ కేంద్రంగా గుర్తించడమే ప్రజాస్వామ్య వ్యూహంలోని ప్రాణప్రద భాగం. ఆర్టికల్?324 ప్రకారం ఎన్నికల సంఘానికి "ఎన్నికల నిర్వహణ, ప్రక్రియల నియంత్రణ, నియామకాలు, ఉపసంహరణల నిర్వహణ" వంటి విస్తృత అధికారాలు అప్పగించబడ్డాయి. ఈ అధికారాల మేరకు తయారయ్యే ఎలక్షన్ కమిషన్ (పవర్, ఫంక్షన్స్, ఫంక్షనాలిటీస్) రూల్స్, ఎలక్షన్ గ్రాంప్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, %వీశీసవశ్రీ జశీసవ శీట జశీఅంబఖ్% వంటి నియమావళులు ఎన్నికల పారదర్శకతను, నిష్పక్షపాతత్వాన్ని కాపాడుతాయి. ప్రతి ఎన్నికకు సంబంధించి బ్యాలెట్ పేపర్ డిజైన్, పోలింగ్ బూత్ ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీటీవీ ఫుటేజ్ స్టాండర్డ్స్, ఫలితాల ప్రకటనకు సంబంధించిన ప్రక్రియ%ఖ్రశ్రీశ్రీ% ఈసీ మే ప్రణాళికగా సిద్ధం చేసి అమలు చేస్తుంది. ఎన్నికల వ్యవహారాలపై హైకోర్టులు, సుప్రీంకోర్టు తీర్పులు కూడా దిశానిర్దేశక పాత్ర పోషిస్తాయి. చట్టపరమైన ఈ సమగ్ర భుజాలు అకంప్రమైజ్‌గా పనిచేస్తేనే ఈసీ ప్రామాణికత సుస్థిరంగా నిలవగలదు.అయితే, కొత్త గణాంకాలు, డిజిటల్ డేటాబేస్‌లలో సవరాలు, వృద్ధాప్య రిజిస్ట్రేషన్లు, చిరునామాల కరీఓవేషన్లు వంటి కారణాలతో ఓటర్ల సంఖ్య ఏర్పడే రాండమ్ పెరుగుదలల వెనుక దౌర్భాగ్యం కూడా ఉండొచ్చు. మహారాష్ట్రలో ఐదుమాసాల్లో 4.1 మిలియన్ ఓటర్ల పెరుగుదల గమనించబడింది. గత ఐదేళ్లలో మాత్రం 3.1 మిలియన్ మాత్రమే నమోదయ్యిండగా ఇది అనూహ్యంగా కనిపించింది. నిజానికి ఈ పెరుగుదల వాస్తవికమెనా లేక గణాంక వ్యత్యాసమెనా అనేది స్థానిక రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, మరణపత్రాల నవీకరణ, అడ్రస్ క్యూరేషన్‌తో పాటు ప్రభుత్వ కార్యాలయాల సామర్థ్యాన్ని ఆధారపడి ఉంటుంది. విధులలో భాగంగా ఐవోఆర్ఐయస్‌పీఆర్, తహసీల్దార్ కార్యాలయాల అభ్యర్థన విధానాలు, సర్వేలు, మనవళ్లు నిర్వహించే ఇంటర్వ్యూలు ఈ పెరుగుదల వెనుక అతిముఖ్య ఘట్టాలు. తరగతి తీసుకోకుండా పోలింగ్ గణాంకాలు విశ్లేషించి తెలంగాణ, రాయపూర్, దిగుబడి జిల్లాల్లోని పోలింగ్ శాతాలతో పోల్చితే కూడా మహారాష్ట్ర డేటా వింతగా ఉంటే, అందుకు నిజమైన కారణాలపై పరిశోధనలు, అధికారుల వాయిస్ రికార్డులు, ఫీల్డ్ నివేదికలు అవసరం.పోలింగ్ శాతం గురించి చెప్పాలంటే, పోలింగ్ ముగిసిన సమయానికి ఓటింగ్ శాతం సుమారుగా 58.22%గా నమోదవగా, ఫలితాల ప్రకటన సమయంలో అది 66.05%గా పెరిగింది. అంటే, పోలింగ్ గడువు ముగిసిన తర్వాత తుదిసేపటి రోలింగ్‌లో మరో 76 లక్షలమంది ఓటేశారు అని కాంగ్రెస్ వాదిస్తోంది. ఈ వాదనకు సమాన్యం "స్పీడీ మెషీన్లలో బ్యాచ్ ఎంట్రీ", "వేగత్వాన్ని పెంచే టెక్నాలజీ"ల వాడకం ద్వారా ఓట్లను వేగంగా నమోదు చేసే అవకాశం ఉండొచ్చని నిపుణులు సూచిస్తారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ ఏర్పాటు స్థాయిలు, సమయ నిర్ధారణ పరికరాల ఖచ్చితత్వం కూడా గమనించాల్సిన అంశాలు. ఈలాగే ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ వ్యవస్థలో అకస్మాత్ డేటా మార్పులు, మెషీన్ లోగ్స్ ఫెడరల్ సర్వర్‌లకు సబ్‌మిట్ విధానం కూడా గమనించతలయినవి.భారం రాజకీయ వేదికలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన "ఈగిల్ గ్రూప్" ఇదే విశ్లేషణాత్మక దృష్టికోణాన్ని తీసుకుని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నిస్తుంది. బీసీ/ఓబీసీ బెంచ్ మార్క్‌లు, పూర్వ రిజర్వేషన్ అంతర్ముఖ సంఘటనలు, ఓటర్ల జాబితాల లోపాలు, మరచిపోయిన ఫుటేజ్ కేసులు%ఖ్రశ్రీశ్రీ% ఈ యుద్ధంలో వాదనాల ఆయుధాలు. అదే సమయంలో బీజేపీ మద్దతుదారులు ఎన్నికల సంఘ స్థితిగతులను నిలదీస్తూ వ్యతిరేక స్పీనర్లు ప్రసారం చేస్తున్నారు. ఈ రాజకీయ యుద్ధంలో ప్రసార మీడియా విశ్లేషకులు బాయ్కాట్‌లు, ఫ్ర్యాంక్ టాక్స్, "ఫ్రెండ్స్ ఫర్ ఈసీ" వంటి పిలుపులతో నిలిచినా, ప్రజా విశ్వాస సంక్షోభం దూరమవడానికి ఇంకా చాలా అవసరం.ప్రజా అవగాహన పెంపొందించేందుకు యూఎన్, మహిళా నాయకత్వ సంస్థలు, ఇంటర్నేషనల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ నివేదికలు, ఓటర్ సర్వేలు, ఫీల్డ్ స్టడీస్, సోషల్ మీడియా సెంటిమెంట్ అనలిసిస్‌లను కూడా ఉపయోగించాలి. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్‌లు ఏం తెలియజేస్తాయో వీడియో డేటా, ఫ్యాక్ట్‌చెక్ నివేదికలు సహాయపడతాయి. ఎన్నికల సంఘం విడుదల చేసే జనరల్ ఎలక్షన్ పన్ఫార్మెన్స్ రిపోర్ట్‌లలో రిపోర్ట్ స్థాయిలు సాకారాత్మకంగా ఉంటే ప్రజల్లో ఇన్ట్రెస్ట్, విశ్వాసం పెరుగుతుంది.నిర్వహణ పూర్వకంగా, సంస్థాగత సవాళ్ళను తీర్చడానికి ఎలక్ట్రానిక్ ట్రయిల్స్ విస్తరించడం, %ఎవూూా% వినియోగాన్ని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అనివార్యంగా చేయడం, సీసీటీవీ ఫుటేజ్‌లను కేంద్ర సర్వర్‌లో స్ట్రీమ్ చేయడం వంటి పరిష్కారాలు సజావుగా అమలు కావాలి. ఫలితాల ప్రకటన సమయంలో సోషల్ మీడియాలో, అడ్వాన్స్ ఫీట్ ప్రక్రియ ద్వారా గణాంకాలు సందర్భోచితంగా అందించాలి. "బూట్‌ఓన్ సర్వే"గా పోలింగ్ స్టాఫ్, ఓటర్లు, మానిటరింగ్ బాడీ సభ్యులతో ఇంటర్మీడియెట్ ఫీడ్బ్యాక్ తీసుకోవడం వల్ల రియల్‌టైమ్ మెరుగుదలలపై అవగాహన పొందవచ్చు. పార్టీ-ఈసీ మధ్య ఓపెన్ ఫోరంలా చర్చా వేదికలు ఏర్పాటు చేసి హెచ్‌ఆర్ విధానాలూ, నిబంధనల నవీకరణలూ సమీక్షించాల్సి ఉంటుంది. కోర్టులుహైకోర్టు, సుప్రీంకోర్టునియంత్రణను సర్దుబాటు చేస్తూ ఈసీ సామరస్యాన్ని బలపరిచే విధంగా కేసులను తీర్చుదల చేయాలి.భారత ప్రజాస్వామ్య నిర్మాణం బలంగా నిలవాలంటే "ఓటింగ్ రెట్టింపు స్థాయిలు" మాత్రమే కాదు, "ప్రజా అవగాహన స్థాయిలు"ను కూడా పెంపొందించాలి. యువత, పేదతరగతి, మహిళల పాల్గొనగల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రాథమిక విద్యా-పరిశోధన కార్యక్రమాలు, ప్రతి స్కూల్, కాలేజీ, వర్క్‌ప్లేస్‌లో "ఎలక్షన్ లిటరసీ" వర్క్‌షాప్‌లు నిర్వహించాలి. మెసేజింగ్ బోట్స్, %×ఎ=ూ%, చాట్‌బోట్స్ ద్వారా "డిజిటల్ ఓటర్ సౌజన్యం" సమాచార సరఫరా చేసుకోవడం నుండీ సివిక్ ప్లాట్‌ఫార్మ్‌లకు ప్రోత్సాహాన్ని పెంచడం వరకూ ప్రాజెక్ట్‌లు తీసుకోవాలి. ఈ కార్యాచరణలన్నీ కలిసి భారత ప్రజాస్వామ్య భద్రతకు మద్దతుగా నిలవడం ద్వారా, ప్రజలకు ఎన్నికల సంఘంపై ఉన్న విశ్వాసాన్ని మరింత స్థిరంగా చేయవచ్చు.

## ఉద్యోగ కల్పనలో సింహభాగం ఎమ్ఎస్ఎమ్ఈలదే




భారత ఆర్థిక వ్యవస్థలో ఊపిరిగా నిలిచిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల విలువ ఇప్పటికీ పాలక వర్గాలు పూర్తిగా అర్థం చేసుకున్నాయని చెప్పలేం. గణాంకాల పరంగా చూసినప్పటికీ, సామాజిక పారిశ్రామిక శక్తిగా విశ్లేషించినప్పటికీ, ఈ రంగానికి ఉన్న ప్రాధాన్యం అనన్యసాధారణం. భారత స్థూల జాతీయోత్పత్తిలో ఈ రంగం 30 శాతం వరకు వాటాను కలిగి ఉండగా, దేశ ఎగుమతులలో సుమారు 40 శాతం వాటా ఉంది. ఇది కేవలం నంబర్ల గొప్పతనం మాత్రమే కాదు. ఈ రంగం లక్షలాది కుటుంబాల జీవితాల్ని నిలబెడుతోంది. దాదాపు 11 కోట్ల మందికిపైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్న ఈ రంగం, రాబోయే ఐదేళ్లలో 15 కోట్ల ఉద్యోగాలకు దారి తీస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పారిశ్రామిక ఉత్పత్తిలో కూడా ఈ రంగానికి 45 శాతం వాటా ఉండటం దీని ప్రాముఖ్యతను సూచిస్తుంది.ఇవన్నీ చూస్తే, ఎమ్ఎస్ఎమ్ఈలు దేశ ఆర్థిక శక్తిని నిలబెట్టే మూలస్తంభాలుగా కనిపిస్తున్నా, ప్రభుత్వ స్థాయిలో అంత స్థాయి ప్రాధాన్యతనూ, మౌలికవసతుల కల్పననూ ఈ రంగం అందుకోవడం లేదు. ఈ రంగం విజయవంతంగా విస్తరించేందుకు అనేక అవరోధాలు, బ్యూరోక్రటిక్ అడ్డంకులు ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంకుల నుంచి రుణాల మంజూరులో వచ్చే జాప్యం, సబ్సిడీల ఆలస్యం, మార్కెట్‌ను చేరుకునే సదుపాయాల లోపం ఈ రంగ అభివృద్ధిని నిరుత్సాహపరుస్తున్నాయి. ప్రస్తుత గ్లోబల్ మార్కెట్‌లో తీవ్ర పోటీ ఉన్న తరుణంలో ఈ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రభుత్వం అర్థం చేసుకుని, నిర్మాణాత్మక విధానాలతో స్పందించాల్సిన అవసరం ఉంది.చైనా దేశాన్ని ఉదాహరణగా తీసుకుంటే, అక్కడి పాలకులు ఎమ్ఎస్ఎమ్ఈలకు మరింత ప్రాధాన్యతనిస్తూ తక్కువ వడ్డీ రుణాలు, పన్ను మినహాయింపులు, అంతర్జాతీయ మార్కెట్‌కు అనుసంధానం కల్పించే మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, పారిశ్రామిక క్లస్టర్ల స్థాపన వంటి చర్యలతో స్థానిక పరిశ్రమల పునాది బలపరిచారు. ఈ చర్యల ద్వారా స్థానికంగా ప్రోడక్షన్ పెరిగి, ఎగుమతులు విస్తరించాయి. ఈ విధానాల ఫలితంగా చైనా ప్రపంచానికి అతిపెద్ద తయారీ కేంద్రంగా మారిపోయింది. అదే దిశగా మనం అడుగులు వేయకపోతే, మన పరిశ్రమలు ఆర్థికంగా నిలవలేవు. మనకు ఉన్న సహజ వనరులు, మానవ శక్తిని ఉపయోగించుకుని ఉన్నత స్థాయి పారిశ్రామిక సమీకరణలు సాధించాలంటే ఎమ్ఎస్ఎమ్ఈల అభివృద్ధికి దారులు విప్పాలి.ఇంకొక కీలక అంశం ౹ అభివృద్ధి వికేంద్రీకరణ. ఎమ్ఎస్ఎమ్ఈలు ఎక్కువగా చిన్న పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించడం వలన, ఆ ప్రాంతాల ఆర్థిక సామాజిక పరిస్థితులపై గణనీయమైన ప్రభావం చూపిస్తున్నాయి. ఆర్థిక అవకాశాలను కేవలం మెట్రో నగరాలకే పరిమితం చేయకుండా, చిన్న స్థాయిలో అయినా దేశ వ్యాప్తంగా విస్తరించడమే సమానాభివృద్ధికి దారితీసే మార్గం. ఒక పట్టణంలోని యువకుడు ఉద్యోగార్థిగా మిగిలిపోకుండా, తన ప్రాంతంలోనే వ్యాపారం ప్రారంభించి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి చేరాలంటే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం రావాల్సిందే. ముఖ్యంగా స్థానికంగా లభించే ముడి సరుకు ఆధారంగా పారిశ్రామిక క్లస్టర్‌లు ఏర్పాటు చేయడం వల్ల నాణ్యమైన ఉత్పత్తులు, తక్కువ ఖర్చుతో చేయడం సాధ్యమవుతుంది. దీని వల్ల దేశీయ మార్కెట్‌తోపాటు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీకి అనుకూలంగా మారుతుంది.ఇక ఆవిష్కరణలు, సాంకేతిక వినూత్నతలు కూడా ఎమ్ఎస్ఎమ్ఈల ద్వారానే ఎక్కువగా అభివృద్ధి చెందుతున్నాయి. తక్కువ పెట్టుబడి, తక్కువ వనరులతో, స్థానిక అవసరాలకి అనుగుణంగా తక్షణమే స్పందించగల సమర్థత ఈ రంగానికి ప్రత్యేకత. ఈ రంగం సృజనాత్మకతకు కేరళ, తమిళనాడు, పంజాబ్ వంటి రాష్ట్రాల్లోని చిన్న పరిశ్రమలు ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో దేశవ్యాప్తంగా పెద్ద పరిశ్రమలకే దోహదపడే చిన్న యూనిట్‌లు సాంకేతికంగా అత్యున్నత సేవలను అందిస్తున్నాయి. ప్రభుత్వ రంగ పరిశ్రమలకూ, విదేశీ దిగ్గజాలకూ, స్టార్టప్‌లకూ వారే చిన్న పరిశ్రమలుగా సరఫరాదారులుగా నిలుస్తున్నారు. ఈ అనుసంధానం మరింత బలోపేతం కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలి.కేవలం పథకాలు ప్రకటించడం, పేర్లు పెట్టడం సరిపోదు. అవి ఫలప్రదంగా అమలు కావాలంటే అవి క్షేత్ర స్థాయికి చేరుకోవాలి. అవినీతి, మధ్యవర్తిత్వం, ప్యాకేజింగ్ సంస్థలు అనే పేర్లతో చిన్న యూనిట్‌లను దోచుకునే వ్యవస్థలను నిర్మూలించాలి. సింగిల్ విండో క్లియరెన్స్, సులభమైన రిజిస్ట్రేషన్, సమర్థవంతమైన డిజిటల్ పద్ధతులు ఈ రంగ అభివృద్ధికి తలుపులు తెరుస్తాయి. అంతేగాక పాఠశాల, కళాశాల స్థాయిలోనే విద్యార్థుల్లో పరిశ్రమల పట్ల ఆసక్తిని పెంచేలా విద్యావ్యవస్థలో మార్పులు అవసరం. విజ్ఞాన ఆధారిత వ్యాపారాలు, ఆవిష్కరణల పట్ల గౌరవం పెరగాలి. యువత ఉద్యోగార్థులుగా మిగిలిపోకుండా, ఉద్యోగదాతలుగా ఎదగాలంటే తగిన పాఠ్యాంశాలు, మెంటార్ షిప్, ఇన్క్యుబేషన్ సపోర్ట్ కావాలి.విజయవంతమైన ఎమ్ఎస్ఎమ్ఈలకు సంఘటిత గుర్తింపు ఇవ్వడం కూడా అవసరం. ప్రతి చిన్న పరిశ్రమ ఒంటరిగా పోరాడటం కాదు. వాటిని అసోసియేషన్‌లుగా సమీకరించి మౌలిక వసతులు, మార్కెటింగ్ సహాయం, ఎగుమతులకు మార్గదర్శకాలు ఇవ్వడం ద్వారా ఈ రంగాన్ని వ్యవస్థీకృత మార్కెట్‌కు అనుసంధానం చేయొచ్చు. డిజిటల్ వర్చువల్ మేళాలు, పరిశ్రమల ప్రొఫైల్ ప్రదర్శనలు, ప్రభుత్వ కొనుగోళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి చర్యల ద్వారా వాటికి స్థిరమైన ఆదాయ మార్గాలు లభిస్తాయి.ఇవి సమష్టిగా జరిగితే, మన దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగం, గ్రామీణ ఉపాధి లోపం, మైగ్రేషన్, ఉపాధి అసమానతల సమస్యలన్నింటికీ పరిష్కారాలు లభించవచ్చు. మానవ వనరులున్న దేశంలో వనరులను వినియోగించుకునే తీరే అభివృద్ధికి బీజం వేస్తుంది. కనుక ఎమ్ఎస్ఎమ్ఈలు కేవలం చిన్న పరిశ్రమలు కాదు, అవి దేశ ఆర్థిక, సామాజిక పునర్నిర్మాణానికి పునాది రాళ్లుగా పరిగణించాలి. ఈ రంగాన్ని గౌరవించడం అంటే దేశ ప్రజల శ్రమను గౌరవించడం. ఈ రంగానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యం ఇవ్వని ప్రతి రోజు, మన దేశ అభివృద్ధి మరింత ఆలస్యం అవుతోంది.మనకు అద్భుతమైన వనరులున్నాయి. వాటిని వినియోగించుకునే దిశగా పటిష్ఠ విధానాలు తీసుకుంటే, భారతదేశం మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులతో ప్రపంచాన్ని ఆకర్షించే శక్తిని పొందగలదు. ఇది కేవలం ఆర్థిక మార్పు కాదు ౹ ఇది సామాజిక రుణం తీర్చే మార్గం.

## కార్పొరేట్ కులతత్వం: వెలుగుల్లో నల్లటి నీడ




జిలుగుల ప్రపంచం అంటే కార్పొరేట్. సూటు బూటాలు, కాచిన ఇంగ్లీషు, గాజు భవనాలు, గ్లోబల్ కల్చర్ ఇవన్నీ మనకు ఒక ఆధునికత భ్రమను కలిగిస్తాయి. కాని ఆ మెరిసే పొరల వెనుక పాకిన మలిన వాస్తవాలు మనల్ని దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. తాజాగా ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో ఒక దళిత బహుజన పైలట్‌కు ఎదురైన అనుచిత, కులవివక్షా వ్యాఖ్యలు ఆ కార్పొరేట్ సంస్కృతిని ప్రశ్నించాయి. "నువ్వు అడవివాడివి.. చెప్పులు కుట్టుకునే పనివాడు.. విమానాలు నడపడం నీ వల్ల కాదురా!" అంటూ పనివేళ్లే కాదు, చుట్టుపక్కలవారూ వ్యాఖ్యానించారంటే, అది వ్యక్తిగతంగా ఓ ఉద్యోగికి ఎదురైన అవమానం కాదు. అది మొత్తం కార్పొరేట్ వ్యవస్థలో దాగి ఉన్న 'కులవాసన'ను బట్టబయలుచేసే ఉదంతం.ఒక వ్యక్తి సాంకేతిక అర్హతలు, విజ్ఞానం, ట్రైనింగ్ అంతటినీ పక్కన పెట్టి, అతడి పుట్టుక ఆధారంగా తక్కువచేసే భావన ఇంకా 21వ శతాబ్దపు గ్లోబలైజ్డ్ ఇండియాలో కూడా ఉన్నదంటే అది దిగజారుడు మనస్తత్వపు లక్షణం మాత్రమే కాదు. అది మన సమాజపు మూలాల్లోంచి విస్తరించిన సాంస్కృతిక క్రిమిగా ఉండిపోయిందని సూచిస్తుంది.భారత రాజ్యాంగ నిర్మాణ సమయంలో డాక్టర్ అంబేద్కర్ "కులవ్యవస్థ అనేది కేవలం శ్రమ విభజన కాదు, అది శ్రామికుల విభజన" అని చెప్పిన మాటలు ఇప్పుడు మరింత సముచితంగా వినిపిస్తున్నాయి. కంపెనీలు ఆర్థిక ప్రోత్సాహాల ఆధారంగా, మేధా ఆధారంగా అభివృద్ధిని నెట్టిచెప్పే చోటుగా కనిపించినప్పటికీ %-% అక్కడ మానవతా విలువల శూన్యత ఉన్నప్పటికీ, ఈ దేశ సామాజిక వాస్తవికతలను ఎదుర్కొనే ప్రయత్నం జరగలేదని తెలుస్తోంది.భారతదేశంలో సామాజిక స్థితిగతులు, ముఖ్యంగా కుల వ్యవస్థ వలన, విద్యలోనే కాదు ఉద్యోగాల్లోనూ, నైపుణ్య వికాసంలోనూ తీవ్ర అసమానతలు ఏర్పడ్డాయి. ఇది కేవలం ప్రభుత్వ రంగానికి పరిమితం కాదు, కార్పొరేట్ రంగం కూడా దీనినుంచి మినహాయింపుకాదు. మనకు తెలిసిన దళిత వివక్షలు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో, ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాసంస్థల్లో బయటపడతాయని అనుకుంటాం. కానీ, తక్కువగా మాట్లాడబడుతున్న, గట్టిగా ప్రతిఘటించని, వెలుతురులోకి రాని మరో ప్రపంచం కార్పొరేట్ ప్రపంచం.కార్పొరేట్ రంగం అనేది కులతత్వానికి మినహాయింపుగా మారుతుందని ఆశించిన వారు, తాజాగా వెలుగులోకి వచ్చిన ఉదంతాలతో మౌనంగా తలదించుకోవాల్సి వస్తుంది. ఈ రంగం మైన్స్‌కి ఎత్తిపోతలతో నిండిన నేల. ఇది లాభాల ప్రయోజనాలే కాక, అధికారం, ఆధిపత్యాల గొప్పపోరాటాలకు వేదిక. ఈ ఆధిపత్యాలలో ముఖ్యమైనదే ౹ బ్రాహ్మణీయ వర్ణాధిపత్యం. ఇది మనం రోజు చూసే రీసెప్షన్ కౌంటర్లలో, హెచ్‌ఆర్ డెస్క్‌లలో, టాప్ లెవెల్ మేనేజ్‌మెంట్‌లో, సెలెక్షన్ కమిటీ లెవెల్లో కనిపిస్తుంది. కేవలం ఉద్యోగాల్లోనే కాదు, ఆ ఉద్యోగుల మానసిక, నైతిక, ఆత్మగౌరవ స్థాయిలోనూ ఇవి చీకటి బిందువులుగా నిలుస్తున్నాయి.ఇండిగో ఘటనతో పాటు గతంలోనూ పలువురికి ఎదురైన నిర్బంధ అనుభవాలు, వివక్షలు వెలుగులోకి వచ్చాయి. అయితే అవి పత్రికా ప్రపంచంలో ఎక్కువ కాలం నిలవకుండానే ఓ వార్తగా మిగిలిపోతున్నాయి. సమస్య ఏంటంటే, కార్పొరేట్ సంస్థలు 'సామాజిక సమానత్వం'పై తమ విధానాలను నిత్యం ప్రచారం చేసుకుంటున్నా, వాటి అమలులో మాత్రం పూర్తి విఫలమవుతున్నాయి. టాలెంట్‌కి రెస్పెక్ట్, సమానావకాశాల హామీ, గ్లోబల్ ఎథిక్స్ అన్నవి వాగ్దానాలకే పరిమితమవుతున్నాయి.ఇక్కడ ప్రశ్నించవలసినది ౹ కార్పొరేట్ ప్రపంచం కులతత్వానికి మైనపుతెర అయిపోయిందా? లేక ఆవిష్కరణల ప్రపంచంలోనూ కులచిహ్నాలు దృఢంగా పాతుకుపోయాయా? సాంకేతిక రంగాలు, స్టార్టప్‌లు, ఐటీ రంగం, ఫైనాన్స్ రంగం %-% ఇవన్నీ ఆధునిక సమాజ దర్పణాలుగా ఉన్నప్పటికీ, వాస్తవంలో వాటిలో కూడా నియామక ప్రక్రియలు, ప్రొమోషన్ విధానాలు, వేతన అసమానతలు ౹ ఇవన్నీ కులబేధాలకు దారితీసేలా ఉండటం గమనార్హం. చాలా చోట్ల దళిత, ఆదివాసీ యువతలకు 'కల్చరల్ ఫిట్' పేరుతో నెగటివ్ ట్యాగ్ అంటించి నైపుణ్యం ఉన్నా పక్కనబెడతారు.ఒక వైపు 'ఇన్‌క్లూజివ్ వర్క్‌ఫోర్స్' అని బేనర్లు పెట్టుకుని, 'డైవర్సిటీ అండ్ ఇక్విటీ' పేరుతో సెమినార్లు పెట్టుకుంటూ, మరోవైపు అదే సంస్థల్లో కులం ఆధారంగా అభద్రతితనాన్ని నింపడం అతి ఘోర దూషణ. పైగా ఎక్కువ సందర్భాల్లో బాధితులు మాట్లాడలేరు. ఎందుకంటే హేతుబద్ధంగా ఫిర్యాదు చేసే స్థితిలో వారు ఉండరు. బలమైన సపోర్ట్ వ్యవస్థలు, విన్నపాలను వినే స్వచ్ఛమైన ప్రాసెస్‌లు లేకపోవడం దీనికి కారణం.ఈ సమస్యకు మూలంగా ఉంది ౹ భారత విద్యా, ఉద్యోగ, ఉద్యోగపర వ్యవస్థల్లోకి ప్రవేశించేటప్పుడు దళిత యువత ఎదుర్కొనే ఆత్మవిశ్వాస లోపం. అది వారి సమస్య కాదు. అది వారిని అణగదొక్కించే, వదిలేసే, అర్థస్వతంత్రత లేకుండా పెంచే సామాజిక వ్యవస్థ పర్యవసానం. కార్పొరేట్ ప్రపంచం మాత్రం ఆ లోపాన్ని అర్థం చేసుకోదు. అందుకే వారికి తక్కువ నైపుణ్యం ఉన్నవారిగా ట్యాగ్ చేస్తూ, అర్థశక్తిగా వర్ణిస్తూ వర్గీకరిస్తుంది.కార్పొరేట్ రంగాల్లో కులతత్వాన్ని ఎదుర్కొనే మెకానిజాలు బలహీనంగా ఉన్నాయంటే, దానికీ మన సమాజంలో కులంపై విశ్లేషణ లేకపోవడమే కారణం. సమానత్వాన్ని నమ్మే సంస్కృతి పెరిగేందుకు, సంస్థలలో నైతిక అవగాహన పెరిగేందుకు విద్యా రంగం నుండి ప్రారంభించాల్సిన అవసరం ఉంది. ఒక ప్రెజెంటేషన్ స్కిల్‌కే కాదు, ఒక ఉద్యోగిని మానవత్వంతో చూసే కల్చర్‌కు మెరుగులు దిద్దాలి.కార్పొరేట్ వేదికలపై కులపరమైన హెయిరింగ్, ట్రెయినింగ్, ప్రమోషన్, వేతన వ్యవస్థలపై ఓ ఆడిట్ విధానం రావాలి. ప్రతి సంస్థ సామాజిక న్యాయం సాధించే విధంగా తనకు తానే సరైన ప్రశ్నలు వేయగలగాలి. కోటాల అవసరం కార్పొరేట్ రంగంలో లేదన్న వాదన ౹ కులమనే అసమానత ఓ బాధ్యత కాకుండా మరచిపోతే ౹ అది స్పష్టమైన దురుద్దేశపూరితతే. మరీ ముఖ్యంగా, కార్పొరేట్ మానవ వనరుల శాఖలు ౹ 'ఇండస్ట్రియల్ రిలేషన్స్'కి పునఃవ్యాఖ్యలే కావాలి. ఉద్యోగుల మధ్య వివిధతల్ని గౌరవించేలా, సమానతను ధృవీకరించేలా మానవ వనరుల పాలసీలు ఉండాలి.దళితుల గొంతు వినిపించేందుకు మానవహక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, మీడియా మరింత చురుగ్గా ఉండాలి. మౌనం మనుషుల హక్కులను నాశనం చేస్తుంది. ముఖ్యంగా కార్పొరేట్ సంస్థల్లో దళితుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్‌లు, జెండర్-కుల భేదాలపై అవగాహన కార్యక్రమాలు, సానుకూల చర్యల ప్రణాళికలు అవసరం. అమెరికాలోని "ఎఫర్మేటివ్ యాక్షన్" నైతిక స్ఫూర్తిని భారత కార్పొరేట్ రంగం కూడా అంగీకరించాలి.మొత్తానికి, కార్పొరేట్ రంగం అంటే కేవలం లాభాలు, బ్రాండ్‌లు కాదు. అది సమాజ ప్రతిబింబం. మనం ఎటు పోతున్నామో తెలియజేసే అద్దం. ఆ అద్దంలో కులతత్వం రూపంలో ఓ మలిన మచ్చ కనిపిస్తే %-% అది మొత్తం దేశవ్యూహానికి మచ్చే. దాన్ని శుద్ధి చేయాలంటే %-% ప్రథమంగా అంగీకరించాలి. తరువాత స్పందించాలి. చివరకు మారాలి. ఈ మార్పు సాధించాలంటే ౹ ఉద్యోగుల నుంచి పాలకుల వరకు మారాలి. కోడై మన్నుకునే నైతిక ధైర్యం, రణరంగంలో గళం ఎత్తే ప్రజాశక్తి అవసరం. లేదంటే కార్పొరేట్ కులతత్వం ౹ మౌనం ముద్ర వేసుకున్న భయంకర వెధవగా మన ప్రగతిని బంధించేస్తుంది.


## భక్తి

### ఉలూచి ప్రాణదాతే కానీ



మహాభారతంలో ఉలూచి (ఉలూపి) పాత్రచిత్రమైనది. ఆమె పాతాళలోకంలో నాగులకు రాజైన కౌరవ్యుడి కూతురు. అర్జునుడి తీర్థయాత్రల సమయంలో ఈ పాత్ర పరిచయం అవుతుంది. పాండవులు ఒక నియమం పెట్టుకుంటారు. వారిలో ఎవరైనా ద్రౌపదితో ఏకాంతంగా ఉండగా... మిగిలినవారు ఆ వైపు వెళ్ళకూడదు. ఏ కారణంగానైనా ఆ నియమాన్ని ఉల్లంఘించినట్టయితే... నిర్ణీతకాలం తీర్థయాత్రలు చేయాల్సి ఉంటుంది. ఒకసారి ధర్మరాజు, ద్రౌపది ఏకాంతంలో ఉండగా... ఆర్త రక్షణ కోసం తన విల్లమ్ములు తీసుకోవడానికి ఆ మందిరంలోకి అర్జునుడు ప్రవేశించక తప్పని పరిస్థితి ఎదురవుతుంది. అందుకు పరిహారంగా అర్జునుడు తీర్థయాత్రలకు బయలుదేరుతాడు. అతను గంగానదిలో స్నానం చేస్తూ ఉండగా... నాగకన్య అయిన ఉలూచి అతడి కాలు పట్టుకొని పాతాళానికి లాక్కుపోతుంది. తనను పెళ్ళాడమని అర్జునుణ్ణి ప్రాధేయపడుతుంది. మొదట అర్జునుడు నిరాకరించినా... ఆమె అతణ్ణి ఒప్పించి వివాహం చేసుకుంటుంది. కొన్నాళ్ళకు అర్జునుడు ఆమెను విడిచిపెట్టి వెళ్ళిపోతాడు. వారికి ఇరావంతుడనే కొడుకు జన్మిస్తాడు. అతను మహాభారత యుద్ధంలో మరణిస్తాడు.అర్జునుడి పాపం...ఒక రోజు ఉలూచి గంగానదిలో స్నానానికి వస్తుంది. అక్కడికి వసువులు వచ్చి, గంగాదేవితో మాట్లాడడం గమనిస్తుంది. తమ వసువుల్లో ఒకరు శాపవశాత్తూ గంగాపుత్రుడైన భీష్ముడిగా జన్మించి... భారత యుద్ధంలో సాధించిన విజయాలను వారు వివరిస్తూ ఉంటే... శిఖండిని అడ్డుపెట్టుకొని భీష్ముణ్ణి అర్జునుడు చంపాడని గంగాదేవి ఆవేదన చెందుతుంది. అప్పుడు వసువులు "నీవు ఆజ్ఞాపిస్తే అర్జునుణ్ణి శాపంతో భస్మం చేస్తా"మంటారు. అందుకు గంగాదేవి సమ్మతిస్తుంది. ఆ మాటలు విన్న ఉలూచి పరుగుపరుగున పాతాళలోకానికి వెళ్ళి, అర్జునుణ్ణి కాపాడాలని తన తండ్రిని కోరుతుంది. కౌరవ్యుడు ఆమెతో కలిసి వసువుల దగ్గరకు వస్తాడు. తన కుమార్తెకు పతిభిక్ష పెట్టాలని కోరుతాడు. వారి వేదనను చూసి కరిగిపోయిన వసువులు "మేము ఊరుకున్నా అర్జునుణ్ణి ఆ పాపం వెంటాడుతూనే ఉంటుంది. అతను నరకానికి వెళ్ళక తప్పదు.అర్జునుడు తన కుమారుడి చేతిలో మరణించడమే పాపపరిహారం" అంటారు. భారత యుద్ధం తరువాత... అర్జునుడికి మిగిలిన కుమారుడు బభ్రువాహనుడు మాత్రమే. అర్జునుడు-చిత్రాంగదల కుమారుడైన అతను మణిపుర రాజ్యానికి పాలకుడు. అతనికీ, అర్జునుడికీ మధ్య యుద్ధం జరిగే సందర్భం కోసం [illegible] ఉంటుంది.కొన్నాళ్ళకు ధర్మరాజు అశ్వమేధ యాగం చేస్తాడు. యాగాశ్వ రక్షణ కోసం దాని వెంట బయలుదేరిన అర్జునుడు.. మణిపుర రాజ్యంలోకి ప్రవేశిస్తాడు. ఇది తెలుసుకున్న బభ్రువాహనుడు తండ్రికి స్వాగతం చెప్పడానికి వెళతాడు. అతణ్ణి అర్జునుడు ఎగతాళి చేస్తాడు. వెనుతిరిగి వస్తున్న బభ్రువాహనుణ్ణి ఉలూచి కలుసుకుంటుంది. యాగాశ్వాన్ని బంధించి, వాటి వెనుక వచ్చినవారిని జయించడమే రాజ ధర్మం అని చెప్పి, అర్జునుడితో యుద్ధం చేయమంటుంది. అప్పుడు బభ్రువాహనుడు యుద్ధానికి దిగి, అర్జునుణ్ణి ఓడిస్తాడు. అతను సంధించిన ఒక అస్త్రం అర్జునుడి ప్రాణాలు తీస్తుంది. ఈ సంగతి తెలిసిన చిత్రాంగద రణరంగానికి చేరుకొని విలపిస్తూ ఉంటుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
సోమవారం
30 । జూన్ । 2025



## పాకిస్థాన్ సైన్యానివి తప్పుడు ఆరోపణలు.. తీవ్రంగా ఖండించిన భారత్



**న్యూఢిల్లీ-నవభూమి:**పాకిస్థాన్ లో శనివారం జరిగిన ఆత్మాహుతి దాడి వెనుక భారత్ హస్తం ఉందని పాక్ సైన్యం చేసిన ఆరోపణలను భారత విదేశాంగ శాఖ కొట్టిపారేసింది. ఆ దాడితో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింది. దాడి వెనుక తమ హస్తం ఉందంటూ పాకిస్థాన్ సైన్యం చేస్తున్నవి పూర్తిగా తప్పుడు ఆరోపణలని పేర్కొంది. భారత విదేశాంగ శాఖ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. %పాక్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో శనివారం ఈ ఆత్మాహుతి దాడి జరిగిందని, ఈ దాడి నేపథ్యంలో భారత్‌పై నిందలు వేస్తూ పాకిస్థాన్ సైన్యం చేసిన అధికారిక ప్రకటన తమ దృష్టికి వచ్చిందని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. పాక్ సైన్యం ప్రకటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టంచేసింది.

కాగా పేలుడు పదార్థాలున్న వాహనంతో ఓ ఉగ్రవాది ఆర్మీ కాన్వాయ్‌పైకి దూసుకెళ్లాడు. దాంతో వాహనంలో భారీపేలుడు సంభవించింది. ఈ పేలుడులో 13 మంది పాక్ సైనికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పౌరులు, ప్రభుత్వాధికారులు కలిపి మరో 24 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఇదిలావుంటే.. పాకిస్థాన్‌లోని తాలిబన్ హఫీజ్ గుల్ బహదూర్ గ్రూపునకు చెందిన ఉసూద్-అల్-హర్బ్ ఈ పేలుడుకు బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించింది.

## ఉత్తరకాశీలో క్లౌడ్ బరస్ట్.. ఆకస్మిక వరదలతో 9 మంది గల్లంతు



**ఉత్తరకాశీ-నవభూమి:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తర కాశీ జిల్లాలో కుంభవృష్టి కురిసింది. మేఘాలకు చిల్లులు పడ్డాయా అనేంతలా బార్‌కోట్-యమునోత్రి మార్గంలోని సిలాయ్ బాంద్‌లో వర్షం దంచికొట్టింది. ఒక్కసారిగా వరద పోటెత్తడంతో నిర్మాణంలో ఉన్న ఓ హోటల్ ధ్వంసమైంది. దీంతో అక్కడ పనిచేస్తున్న 9 మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈనేపథ్యంలో వారిని రక్షించేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్‌లో పోలీసులు, ఎస్?డీఆర్ఎఫ్, ఎన్?డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొన్నాయని ఉత్తరకాశీ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ ఆర్య వెల్లడించారు. %కాగా, ఆది, సోమవారాల్లో భారీ వర్షాలుకురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. అయితే ఉత్తరాఖండ్‌లో గత కొన్నిరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నందప్రయాగ, భనేరోపాణి వద్ద జాతీయ రహదారి ధ్వంసమవడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

# నేషనల్ హైవేపై ఏఐ సిస్టమ్..



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో జాతీయ రహదారులు రోజురోజుకూ అత్యాధునికంగా మారిపోతున్నాయి. దీంతో నేషనల్ హైవేలపై వాహనాలు రయ్యిమంటూ దూసుకెళ్తున్నాయి. సుదూర ప్రాంతాలకు రోడ్లు విస్తరించడమమే కాకుండా.. విశాలంగా నిర్మిస్తున్నారు. అదే సమయంలో.. భవిష్యత్‌లో నేషనల్ హైవేలు మరింత స్మార్ట్‌గా మారిపోనున్నాయి. తాజాగా ఢిల్లీ-గురుగ్రామ్‌ను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే అత్యాధునిక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది సక్సెస్ అయితే.. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని నేషనల్ హైవేలపై అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. ఇక ఈ ఢిల్లీ గురుగ్రామ్ ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే ఇప్పుడు దేశంలోనే మొట్టమొదటి డిజిటల్ హైవేగా మారిపోయింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా-ఎన్‌హెచ్‌ఏఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను రూపొందించారు. ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ ఈ కొత్త సిస్టమ్‌ను అభివృద్ధి చేయగా.. దాని అమలు బాధ్యతలను ఎన్‌హెచ్‌ఏఐ పర్యవేక్షిస్తోంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు.. ఎన్‌హెచ్-48పై 28 కిలోమీటర్ల మేర అత్యాధునిక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. మొత్తంగా 56.46 కిలోమీటర్ల మేర రహదారిపై ఈ ఏఐ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేగా గుర్తింపు పొందింది. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల గుర్తింపు కోసం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం.

**14 రకాల ట్రాఫిక్ ఉల్లంఘనల గుర్తింపు**

ఇక ఈ ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై సీటు బెల్టు ధరించకుండా ప్రయాణిస్తే అత్యాధునిక కెమెరాలు క్లిక్ మని ఫోటోలు కొట్టేస్తాయి. ట్రిపుల్ రైడింగ్, స్పీడ్ డ్రైవింగ్ వంటి 14 రకాల ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే.. ఈ ఏఐ సిస్టమ్ గుర్తిస్తుంది. ఈ అత్యాధునిక ఏఐ సిస్టమ్‌కు ఎన్ఐసీ ఈ-చలాన్ పోర్టల్ కూడా అనుసంధానం చేసి ఉంచారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందిస్తుంది. ఇప్పటికే రోడ్డు భద్రతపై ఎన్‌హెచ్‌ఏఐ ఎన్నో అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది. ఈ ఏఐ సిస్టమ్ ద్వారా రోడ్డు వినియోగం, రహదారి భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ రహదారిపై ఒక్కో కిలోమీటర్‌కు ఒకటి చొప్పున మొత్తం 110 హై రిజల్యూషన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇవి 24 గంటలు రహదారిపై పూర్తి నిఘాను పెట్టి ఉంచుతాయి. ఈ ఏఐ వ్యవస్థ 5 రకాల వ్యవస్థలను కలిగి ఉంటుంది. ట్రాఫిక్ మానిటరింగ్, యాక్సిడెంట్ వీడియోలు రికార్డ్ చేయడం, వెహికల్ స్పీడ్‌ను కంట్రోల్ చేయడం, సైన్ బోర్డులు, సెంట్రల్ కంట్రోల్ రూమ్ ఉంటాయి. ఈ 5 సిస్టమ్‌లలో కమాండ్ సెంటర్ అనేది డిజిటల్ బ్రెయిన్‌గా ఉంటుంది. ఏదైనా యాక్సిడెంట్ జరిగితే వెంటనే స్థానిక, నేషనల్ హైవే సిబ్బందికి సమాచారం అందిస్తుంది. దట్టమైన పొగమంచు ఏర్పడడం, రహదారిపై అడ్డంకులు ఏర్పడినపుడు, హైవేపైకి జంతువులు వచ్చినపుడు సంబంధిత సిబ్బందిని అలర్ట్ చేస్తుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై అమలు చేసిన ఈ ఆటోమేటెడ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై అమలు చేయాలని కేంద్రం యోచిస్తోంది. అదే జరిగితే మన జాతీయ రహదారులు మరింత ఆధునికతను సంతరించుకోనున్నాయి.

## కళ్లలో కారం కొట్టి.. మెడపై కాలు పెట్టి.. ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య



**బెంగళూరు - నవభూమి:** అక్రమ సంబంధాలు ప్రాణాల మీదికి తెస్తున్నాయి. ప్రియుడిపై మోజుతో వివాహిత మహిళలు తమ భర్తలను కడతేరుస్తున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మేఘాలయ హనీమూన్ మర్డర్ ఘటన మరువకముందే గద్వాలలో పెండ్లయిన నెలకే ఐశ్వర్య అనే మహిళ భర్తను చంపిన విషయం తెలిసిందే. తాజాగా, కర్ణాటకలో కూడా ఇలాంటి ఘోరమే మరొకటి జరిగింది. తమ వివాహేతర బంధానికి అడ్డొస్తున్నాడని ఓ మహిళ తన ప్రియుడితో కలిసి భర్త కళ్లలో కారం చల్లి, మెడపై కాలుపెట్టి దారుణంగా హత్య చేసింది. ఆ తర్వాత అతని మృతదేహాన్ని 30 కిలోమీటర్ల దూరంలో పారేసింది. కర్ణాటకలోని తుమకూరు జిల్లాకు చెందిన సుమంగళ, శంకరమూర్తి (50) భార్యాభర్తలు. సుమంగళ తిప్ఫూర్‌లోని కల్పతరులో ఉన్న బాలికల హాస్టల్‌లో వంటమనిషిగా పనిచేస్తున్నది. దీంతో శకంరమూర్తి ఓ ఫామ్‌హౌస్‌లో ఒంటరిగా నివసిస్తున్నాడు. కాగా, తాను పనిచేస్తున్న చోట కరదలుసంటే గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తితో సుమంగళకు పరిచయమైంది. అదికాస్తా అక్రమసంబంధానికి దారితీసింది. ఈ నేపథ్యంలో శంకరమూర్తి తమకు అడ్డుగా ఉన్నాడని భావించిన సుమంగళ, నాగరాజు.. అతడిని చంపాలని నిశ్చయించుకున్నారు. దీంతో ఈ నెల 24న తుమకూరు జిల్లాలోని తిప్తూరు తాలుకాలోని కడశెట్టిహళ్లీ గ్రామంలో ఉన్న శంకరమూర్తి వద్దకు వెళ్లిన సుమంగళ.. భర్త కళ్లలో కారం పొడి చల్లి కర్రతో కొట్టింది. అనంతరం అతని మెడపై కాలుతో తొక్కి చంపేసింది. ప్రాణం పోయిందని నిర్ధారించుకున్న తర్వాత ప్రియుడితో కలిసి అతని మృతదేహాన్ని ఓ గోనె సంచిలో కుక్కి.. గ్రామానికి 30 కిలోమీటర్ల దూరంలోని దండనిశివర పోలీస్ స్టేసన్ పరిధిలోని ఓ పొలంలో ఉన్న బావిలో పడేశారు. కాగా, శంకరమూర్తి కనిపించకుండా పోవడంతో నోనవినకెరే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదయింది. దర్యాప్తులో భాగంగా మృతుడి మంచంపై కారం పొడి ఆనవాళ్లు గుర్తించిన పోలీసులు.. సుమంగళను తమదైన శైలిలో విచారించడంతోపాటు, ఆమె ఫోన్ కాల్ డేటాను చెక్ చేయడంతో హత్య కుట్ర బయటపడింది.

## స్త్రీ ద్వేషం వ్యాఖ్యలపై మళ్లీ టీఎంసీ ఎంపీల మధ్య వార్

**కోల్‌కతా-నవభూమి:** కోల్‌కతా న్యాయ విద్యార్థినిపై అత్యాచారం ఘటన మరోసారి తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు కల్యాణ్ బెనర్జీ , మహువా మొయిత్రా ల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. లా విద్యార్థిని అత్యాచార ఘటనపై కల్యాణ్ బెనర్జీ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టిన మహువా మొయిత్రా.. ఆయనొక 'స్త్రీ ద్వేషి' అంటూ ఘాటుగా విరుచుకుపడ్డారు. దీనిపై కల్యాణ బెనర్జీ కన్నెర్ర చేశారు. ఒక కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసిన మహువానే అసలైన స్త్రీ వ్యతిరేకి అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వివాదం ఇలా...దక్షిణ కోల్‌కతా లా కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం ఘటనపై కల్యాణ్ బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఇటీవల విమర్శలకు గురయ్యాయి. ఒక స్నేహితుడు మరొక స్నేహితుడిపై అత్యాచారం చేస్తే అలాంటి సందర్భాల్లో ప్రభుత్వ అధికారులు ఎలా రక్షణ కల్పిస్తారు? విద్యాసంస్థలలో పోలీసులను మోహరించాలని అనుకుంటున్నారా? పోలీసులు ప్రతి మూలలోనూ ఉండలేరు అని కల్యాణ్ బెనర్జీ వ్యాఖ్యానించారు. అయితే నేరానికి పాల్పడిన వారు కఠిన శిక్షను ఎదుర్కోవాల్సిందేనని అన్నారు. దీనిపై మహువా మొయిత్రా సామాజిక మాధ్యమంలో స్పందించారు. భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీల్లోనూ స్త్రీ ద్వేషులు ఉన్నారని, ఇలాంటి అసహ్యకరమైన వ్యాఖ్యలు ఎవరూ చేసినా తమ పార్టీ ఖండిస్తుందని అన్నారు. హనీమూన్ నుంచి తిరిగొచ్చి..మహువా మ్నొయిత్రా 'స్త్రీ ద్వేషం' వ్యాఖ్యలపై కల్యాణ్ బెనర్జీ అంతే వేగంగా స్పందించారు. బీజేడీ మాజీ ఎంపీ పినాక మిశ్రాను ఆమె ఇటీవల వివాహం చేసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ఆమెపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. 'మహువా ఇప్పుడే హనీమూన్ ముగించుకుని ఇండియాకు తిరిగి వచ్చారు. నా మీద ఫైటింగ్ మొదలుపెట్టేశారు. నేను మహిళా వ్యతిరేకినని ఆమె అంటున్నారు. మరి ఆవిడ మాటేంటి? 40 ఏళ్ల వైవాహిక జీవితాన్ని తెగతెంపులు చేసుకుని 65 ఏళ్ల వ్యక్తిని వివాహం చేసుకుంది. ఆమె ఒక మహిళను ఆవేదనకు గురిచేయలేదా?' అని ప్రశ్నించారు. నైతిక విలువలకు తిలోదికాలు వదిలిపెట్టినందుకు పార్లమెంటు నుండి బహిష్కరణకు గురైన ఒక ఎంపీ నాకు నీతులు చెబుతున్నారు. నిజమైన మహిళా వ్యతిరేకి ఆమెనే. భవిష్యత్తును ఎలా కాపాడుకోవాలో, డబ్బులు ఎలా కూడబెట్టాలో ఆమెకు బాగా తెలుసు' అని ఘాటుగా విమర్శించారు.

## ట్రెయిన్ టిక్కెట్ వెయిటింగ్ లిస్ట్ కుదింపు



రైళ్లలో వెయిటింగ్ లిస్టును 25%కి పరిమితం చేస్తూ రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయంపై విమర్శలు వస్తున్నాయి. ఇది ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తుందని, రైల్వేకు కూడా ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని కొందరు అంటున్నారు. ఈ నిబంధన ఆచరణ సాధ్యం కాదని అధికారులు చెబుతుండటం గమనార్హం. ప్రయాణికుల సౌకర్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని రైల్వే బోర్డు తెలిపింది. ఈ నిర్ణయం వెనుక అసలు కారణాలేంటి? ఇది ఎవరికి లాభం చేకూరుస్తుంది? అనేది తెలియాల్సి ఉంది.

రైళ్లలో వెయిటింగ్ లిస్టులను 25 శాతానికి పరిమితం చేస్తూ రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నిర్ణయం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది పడతారని కొందరు.. రైల్వేకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని మరికొందరు అంటున్నారు. అయితే, ఈ నెల 16 నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిబంధన ఆచరణ సాధ్యం కాదని రైల్వే అధికారులు కూడా చెబుతున్నారు. దీనిపై రైల్వే బోర్డు స్పందిస్తూ.. ప్రయాణికుల సౌకర్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. కాగా, గతంలో నాలుగు నెలలుగా ఉన్న అడ్వాన్స్ బుకింగ్‌ను కూడా రెండు నెలలకు రైల్వే శాఖ కుదించిన విషయం తెలిసిందే. రైళ్లలో వెయిటింగ్ లిస్టులను తగ్గించడం వల్ల డిమాండ్ తెలుసుకోవడం కష్టమవుతుందని రైల్వే అధికారులు అంటున్నారు. వెయిటింగ్ లిస్ట్ ఎంత ఉంటే, దానికి తగ్గట్టుగా ప్రత్యేక రైళ్లను నడపడానికి అవకాశం ఉంటుంది. కానీ, ఇప్పుడు పరిమితి విధించడంతో డిమాండ్ ఎలా తెలుస్తుందని రైల్వేకు చెందిన రిటైర్డ్ అధికారి ప్రశ్నించారు. రద్దీగా ఉండే రూట్లలో ఎక్కువ రైళ్లు నడపడమే దీనికి పరిష్కారమని ఆయన సూచించారు. వెయిటింగ్ లిస్ట్ తగ్గడంతో రైల్వేకు వచ్చే ఆదాయంలో కోత పడనుందని పేర్కొన్నారు. కొత్త విధానం వల్ల కొన్నిసార్లు రైళ్లలో బెర్తులు ఖాళీగా ఉండి, ఆదాయం తగ్గే అవకాశం ఉందని రిజర్వేషన్ సూపర్‌వైజర్లు అభిప్రాయపడుతున్నారు. రైలు బయలుదేరే ముందు ఏజెంట్లు పరిస్థితిని తెలుసుకొని, కరెంట్ రిజర్వేషన్ ద్వారా డబ్బు సంపాదించే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. అయితే, రైల్వే బోర్డు మాత్రం ఈ నిర్ణయాన్ని సమర్థిస్తోంది. "సమగ్ర అధ్యయనం తర్వాతే 25% పరిమితిని తీసుకువచ్చాం. విపరీతంగా వెయిటింగ్ లిస్టు టికెట్లు జారీ చేయడం వల్ల రైళ్లలో రద్దీ పెరిగిపోతోందని, టికెట్ల రద్దు రుసుముల రూపంలో రైల్వే సొమ్ము చేసుకుంటోందని విమర్శలు వెల్లువెత్తాయి. మాకు ఆదాయం కంటే ప్రయాణికుల సౌకర్యం ముఖ్యం. అన్నీ ఆలోచించే పరిమితి విధించాం" అని రైల్వేబోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఇక, టిక్కెట్ ధరలు కూడా జులై 1 నుంచి కొన్ని రైళ్లలో పెరగనున్నాయి.

తత్కాల్ బుకింగ్.. టికెట్ ధరల పెంపు.. రైల్వే శాఖ అప్‌డేట్స్ ఇవేరోడ్‌సైడ్ స్టేషన్లకు కేటాయించిన కోటా కేవలం 2%-%3 సీట్లు మాత్రమే. అక్కడ కూడా 25% లిమిట్ ఎలా నిర్ణయిస్తారనేది స్పష్టంగా లేదు. ఇది అనాలోచితంగా తీసుకున్న నిర్ణయం అని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. 2013లో కూడా ఫస్ట్ క్లాస్ ఏసీ లేదా ఎకానమీ క్లాస్ టిక్కెట్లకు 30 , సెకెండ్ ఏసీకి 100, థర్డ్ ఏసీ/చైర్ కార్‌కు 300, స్లీపర్‌కు 400 వరకు వెయిటింగ్ లిమిట్ ఉండేది. ప్రస్తుతం 25% పరిమితితో ప్రయాణికుల కోసం అందుబాటులో ఉండే స్థానాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. కాగా, జులై 1 నుంచి క్రమంగా రైళ్ల ఛార్జీలను పెంచుతున్న సంగతి తెలిసింది. దశలవారీగా ఈ పెంపు ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది.

## హెచ్-1బీకి ప్రత్యామ్నాయం ఓ-1!




**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా ప్రేమికులకు హెచ్-1బీ వీసాకు నమ్మకమైన ప్రత్యామ్నాయంగా ఓ-1 వీసా మారింది. ఎస్‌టీఈఎం, వ్యాపారం, కళలు, క్రీడలు వంటి రంగాల్లో అసాధారణ ప్రతిభావంతుల కోసం ఈ వీసాను అమెరికన్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది లాటరీ లేని హెచ్-1బీ వీసాగా పేరు పొందింది. దీనిపై భారతీయులు ఆసక్తి చూపిస్తున్నారు. టాప్ కంపెనీలు కూడా ఈ వీసా ద్వారా నిపుణులను ఉద్యోగులుగా నియమించుకొనేందుకు ముందుకొస్తున్నాయి.

**ఏమిటి ఈ ఓ-1 వీసా?**

దీనిని ఇమిగ్రేషన్ చట్టం, 1990 ప్రకారం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. గొప్ప పురస్కారాలు, స్కాలర్లీ పబ్లికేషన్స్, తమ రంగంలో ఒరిజినల్ కంట్రిబ్యూషన్స్ వంటి ఎనిమిది కఠినమైన ప్రమాణాలను నిర్దేశించింది. అభ్యర్థి వీటిలో కనీసం మూడింటిని సాధించి ఉండాలి. అయితే, చెప్పుకోదగ్గ ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవి ఏమిటంటే, వార్షిక లాటరీ కాని, పరిమితులు కాని లేవు. 93 శాతం అప్రూవల్ రేటు ఉంది. మూడేళ్ల వరకు చెల్లుబాటు ఉంది, గడువును పొడిగించుకునే అవకాశాలు అపరిమితం.

**అనిశ్చితిని అధిగమించొచ్చు**

హెచ్-1బీ వీసాకు విపరీతమైన తనిఖీలు, పరీక్షలు ఎదురవుతున్నాయి. అప్రూవల్ రేటు 37 శాతమే. అదే ఓ-1 వీసా ద్వారా అయితే అత్యధిక నైపుణ్యంగల ప్రతిభావంతులు వ్యవస్థాగత అనిశ్చితిని అధిగమించొచ్చు. అందుకే ఇది ఆకర్షణీయంగా మారింది. అమెరికన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ డేటా ప్రకారం.. 2020 ఆర్థిక సంవత్సరంలో 8,838 ఓ-1ఏ వీసాలు జారీ కాగా, 2023 ఆర్థిక సంవత్సరంలో 18,994 జారీ అయ్యాయి. వీటిని పొందినవారిలో బ్రిటన్, బ్రెజిల్ తర్వాతి స్థానంలో భారతీయులు ఉన్నారు. భారతీయులకు 1,418 ఓ-1ఏ వీసాలు వచ్చాయి. 2020 ఆర్థిక సంవత్సరంలో 487 ఓ-1ఏ వీసాలు భారతీయులకు లభించాయి, అంటే, 191 శాతం పెరుగుదల నమోదైంది. ఎస్‌టీఈఎం గ్రాడ్యుయేట్లు, ఏఐ రీసెర్చర్స్, ఎంటర్‌ప్రెన్యూవర్స్, కళాకారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారు.


**టాప్ స్పాన్సర్స్‌లో టెస్లా, గూగుల్**

ఓ-1 ట్యాలెంట్‌ను చురుగ్గా స్పాన్సర్ చేస్తున్న ప్రధాన అమెరికన్ సంస్థల్లో గూగుల్, టెస్లా, మెక్‌కిన్సే వంటివి ఉన్నాయి. అదేవిధంగా హార్వర్డ్, యేల్ వంటి విశ్వవిద్యాలయాలు భారతీయ ఫ్యాకల్టీని ఈ వీసాల ద్వారా నియమించుకుంటున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) బూమ్ వల్ల ఈ వీసాలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఓ-1 వీసా దరఖాస్తుదారులు తమ పరిశోధనను ప్రచురించాలని, సమావేశాల్లో ప్రసంగించాలని, లేదా, పేటెంట్లను దాఖలు చేయాలని, ఇలా చేయడం వల్ల దరఖాస్తులకు ఆమోదం లభించే అవకాశాలు పెరుగుతాయని కంపెనీలు సలహా ఇస్తున్నాయి. ఉదాహరణకు, 'ది క్యూరియస్ మావరిక్' అనే విద్యా సంస్థను స్థాపించిన సౌందర్య బాలసుబ్రమణి (28)కి ఓ-1ఏ వీసా వచ్చింది. దీనిని బట్టి సంప్రదాయ ఉపాధికి భిన్నంగా ఈ వీసా అందుబాటులో ఉన్నదనే విషయం తేటతెల్లమవుతున్నది.

**సవాళ్లు, వ్యూహాలు**

హెచ్-1బీ ఫీజు కన్నా 10 రెట్లు ఎక్కువగా అంటే 10,000 డాలర్ల నుంచి 30,000 డాలర్ల వరకు ఓ-1 వీసా పొందడానికి ఖర్చవుతుంది. అయినప్పటికీ ఈ వీసా కోసం అత్యధికంగా పెట్టుబడి పెడుతున్నారు. వీటికి పెరుగుతున్న డిమాండ్ వల్ల తమ క్లయింట్ రోస్టర్స్ 60 నుంచి 300కు పెరిగినట్లు జినీ గ్రీన్ కార్డ్ వంటి ఇమిగ్రేషన్ ఫర్మ్‌ చెప్తున్నాయి. ముఖ్యంగా, హెచ్-1బీ లాటరీలో తిరస్కరణకు గురైన భారతీయులు ఓ-1 కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపాయి. ఓ-1ఏ వీసాలు ఏటా 10 శాతం చొప్పున పెరుగుతున్నాయి. కనీస జీతం, ఫార్మల్ డిగ్రీ వంటివేవీ అవసరం లేకపోవడం, అంతర్జాతీయ పురస్కారాలు లేదా మీడియా కవరేజ్ వంటివాటిని సాక్ష్యాలుగా అంగీకరించడం, అతి తక్కువగా 10 రోజుల్లోనే పిటిషన్లను ప్రాసెస్ చేయడం వంటి ఆకర్షణలు ఉత్తమ భారతీయ ప్రొఫెషనల్స్‌కు, అదేవిధంగా, కంపెనీలకు ఓ-1 వీసా ప్రయోజనకరంగా మారింది.

## జగన్నాథుడి ముస్లిం భక్తుడు సాలబేగా కథ, తరతరాలకు స్ఫూర్తి!



**ఒడిశా-నవభూమి:**ఒడిశాలోని పూరీ జగన్నాథుడి రథయాత్ర ఇప్పుడు దేశం మొత్తం ఆధ్యాత్మిక పరిమళాన్ని వెదజల్లుతోంది. ఏటా అత్యంత వైభవంగా జరిగే హిందూ పండుగల్లో ఈ జగన్నాథ రథయాత్ర ఒకటి. దీన్ని ఛారియట్ ఫెస్టివల్ లేదా శ్రీ గుండిచా యాత్ర అని కూడా పిలుస్తారు. చంద్రమాన మాసంలోని శుక్ల పక్ష ద్వితీయ తిథి రోజున జరిగే ఈ ఉత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది భక్తులు.. పూరీ వీధుల్లోకి వచ్చితిలకిస్తారు. ఈ జగన్నాథ రథయాత్రతో ముడిపడి ఉన్న అనేక ఆసక్తికరమైన కథలు, సంప్రదాయాల్లో జగన్నాథ స్వామి ముస్లిం భక్తుడైన సాలబేగా కథ ఒకటి. ఎన్నో తరాల నుంచి ఆదర్శంగా నిలుస్తున్న సాలబేగా.. భక్తికి మతం అడ్డుకాదని నిరూపించిన వ్యక్తి. ఒడిశా ప్రభుత్వ అధికారిక రికార్డుల ప్రకారం.. సాలబేగా ఆ ప్రాంతంలోని అత్యంత గౌరవనీయమైన భక్తి కవుల్లో ఒకరుగా పేరుగాంచారు. ఒక ముస్లిం కుటుంబంలో పుట్టినప్పటికీ.. తన జీవితాన్ని పూర్తిగా జగన్నాథుడిని ఆరాధించడానికి అంకితం చేశారు. ఒక మొఘల్ సుబేదార్‌కు, ఒక హిందూ బ్రాహ్మణ మహిళకు పుట్టిన సాలబేగాకు ఒకసారి దాదాపు ప్రాణాంతకమైన గాయం నుంచి దేవుడి కృపతో బయటపడ్డారు. ఆ తర్వాత సాలబేగా జగన్నాథుడికి గొప్ప భక్తుడిగా మారారు. ఒకసారి కలలో జగన్నాథుడు కనిపించి.. తన గాయాన్ని నయం చేయడంతో ఆయన తీవ్రంగా ప్రభావితం అయ్యాడు. ఆ తర్వాత తన జీవితాన్ని స్వామివారికి అంకితం చేసి.. అహే నీల శైల వంటి భజనలను రచించారు. పురాణాల ప్రకారం.. పూరీ రథయాత్ర సమయంలో జగన్నాథుడి రథం ఒకసారి ఆగిపోయిందట. అయితే అక్కడికి సాలబేగా చేరుకునే వరకు రథం కదలలేదట. ఇప్పటికీ.. ఆ ప్రదేశంలో.. ప్రతీ సంవత్సరం స్వామివారి రథం ఆగుతుంది. ఇది సాలబేగా, జగన్నాథుడి మధ్య విడదీయరాని బంధాన్ని సూచిస్తుంది. ఆయన వారసత్వం ఒడిశా భక్తి సంస్కృతిలో నేటికీ సజీవంగా నిలిచింది. సాలబేగా రచించిన భజనలు, భక్తి గీతాలను ఒడియా భక్తులు ఇప్పటికీ పాడుతూనే ఉన్నారు. మతపరమైన సరిహద్దులను దాటిన ఆయన విశిష్ట భక్తి, ఆధ్యాత్మిక సమగ్రతకు, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి రథయాత్ర సమయంలోనూ ఆయన వారసత్వం సజీవంగా ఉంటుంది. జగన్నాథ రథయాత్ర పురాతన సంప్రదాయాల్లో పాతుకుపోయిన పవిత్ర ఆచారాలను అనుసరిస్తుంది. ఇది రథ స్నానంతో ప్రారంభమవుతుంది. ఈ వేడుకలో విగ్రహాలను 108 కుండల పవిత్ర జలంతో స్నానం చేయిస్తారు. దీని తర్వాత రథ ప్రతిష్ఠ ఉంటుంది. ఇందులో కొత్తగా నిర్మించిన రథాలను పవిత్ర మంత్రాలతో ప్రతిష్ఠిస్తారు. జగన్నాథుడు, సుభద్ర దేవీ, బలభద్రుడు విగ్రహాలతో కూడిన భారీ రథాలను గుండిచా ఆలయం వైపు లాగడమే ఈ పూరీ జగన్నాథ రథయాత్ర. తిరుగు ప్రయాణాన్ని బాహుదా యాత్ర అని పిలుస్తారు. ఈ రథయాత్రలో చివరి ఆచారం నీలాద్రి విజయం.

## 'రా' చీఫ్‌గా ఆపరేషన్ సిందూర్ మాస్టర్ మైండ్.. ఎవరీ పరాగ్ జైన్?



**న్యూఢిల్లీ-నవభూమి:**భారత వెలుపల నిఘాలో కీలకమైన రిసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) కొత్త చీఫ్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్‌ను నియమించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ 'సిందూర్‌లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఈ ఆపరేషన్‌కు తెరవెనుక ఇంటెలిజెన్స్ మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించారు. గగనతల ఉపగ్రహ ఫోటోలు విశ్లేషణ, డ్రోన్ మార్గ సూచనలు వంటి అంశాల్లో ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత %=ూౖా% చీఫ్ రవీ సిన్హా జూన్ 30న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో.. కొత్త చీఫ్ ఎంపిక చేపట్టారు. ప్రస్తుతం రా విభాగంలో సిన్హా తర్వాత అత్యంత సీనియర్ అధికారి జైన్ కావడంతో ఆయన్నే ఎంపిక చేశారని పేర్కొన్నాయి. పరాగ్ జైన్ జులై 1 నుంచి రెండేళ్లపాటు రా చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం జైన్.. 'రా' గగనతల నిఘా, టెక్నికల్ ఇంటెలిజెన్స్ విభాగం ఏవియేషన్ రిసెర్చ్ సెంటర్‌ప్రధాన అధికారిగా ఉన్నారు. 1989 బ్యాచ్ పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి అయిన జైన్.. పంజాబ్‌లో ఖలీస్థాన్ ఉగ్రవాదం తీవ్రంగా ఉన్న సమయంలో డిప్యూటీ ఐజీగా సేవలందించారు. అలాగే, %RAW%లో పాకిస్థాన్ డెస్క్, జమ్మూ కశ్మీర్ విభాగం, శ్రీలంక, కెనడాలో ఇండియన్ మిషన్లలోనూ సేవలందించారు. ప్రత్యేకించి ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్మూ కశ్మీర్‌లోనూ, కెనడాలో ఖలిస్థాన్ మాడ్యూల్స్ పై నిఘాలో కీలక పాత్ర పోషించారు.

రా చీఫ్‌గా పరాగ్ జైన్ బాధ్యతలు చేపట్టడం దేశ బాహ్య భద్రత వ్యవస్థకు ప్రభావవంతమైన నిఘా ఆధారిత చర్యలే కాకుండా.. సాంకేతిక నిఘా, ఇంటర్నేషనల్ ఇంటెలిజెన్స్ సమాచార మార్పిడి వ్యవస్థలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నియామకం దేశ భద్రతకు సంబంధించి ఎంతో కీలకం. ప్రత్యేకించి పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో మళ్లీ ఉగ్రశిబిరాల పునర్నిర్మాణం వేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, పరాగ్ జైన్ నాయకత్వంలోని 'రా' తక్షణమే ప్రతిస్పందించే సంసిద్ధతలో ఉంటుందన్నది స్పష్టం. దేశ భద్రతకు సంబంధించి శత్రుదేశాల కదలికలు, ఏజెంట్లు, వారి కుట్రలపై సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం చాలా కీలకం. ఈ విషయంలో రా ముఖ్య పాత్ర పోషిస్తుంది.



## తట్టుకోలేని తలపోటు - బ్రెయిన్ ఎన్యూరిజం అపాయం!

ప్రముఖ హిందీ నటుడు సల్మాన్ ఖాన్, తనకున్న బ్రెయిన్ ఎన్యూరిజం ఆరోగ్య సమస్య గురించీ, పెళ్లికి అడ్డుపడుతున్న ఆ సమస్యతో తాను పోరాడుతున్న వైనం గురించీ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వివరించాడు. ఇంతకూ బ్రెయిన్ ఎన్యూరిజం అంటే ఏంటి? దాన్ని తీవ్రమైన సమస్యగానే పరిగణించాలా? వైద్యులేమంటున్నారు? తెలుసుకుందాం!సున్నితమైన మెదడులో ఎంత చిన్న సమస్య తలెత్తినా దాని ప్రభావం తీవ్రంగానే ఉంటుంది. అలాంటి సమస్యే.. 'ఎన్యూరిజం'. రక్తనాళాల్లో సమస్యల మూలంగా మెదడులో రక్తస్రావం జరిగే ప్రాణాంతక పరిస్థితి ఇది. అలాగని ఈ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ భయపడిపోవలసిన అవసరం లేదు. మెదడులోని రక్తనాళం గోడలు బలహీనపడడం వల్ల రక్తనాళం ఉబ్బిపోవడం, ఒక్కసారిగా చిట్లి రక్తస్రావం జరగడం లాంటి రెండు పరిస్థితులు కొందర్లో తలెత్తుతూ ఉంటాయి. ఈ జన్యుపరమైన సమస్య పుట్టుకతోనే ఉండవచ్చు. కనెక్టివ్ టిష్యూ డిజార్డర్, రక్తనాళాలను బలహీనపరిచే 'వ్యాస్క్యులైటిస్' సమస్యలు ఉన్నవారికి కూడా ఈ ముప్పు ఉండవచ్చు. రక్తపోటు అదుపు తప్పడం, తలకు దెబ్బలు తగలడం వల్ల కూడా కొందర్లో ఈ సమస్య తలెత్తవచ్చు. కొందర్లో ఈ సమస్య ఉన్నప్పటికీ, అది ఎప్పటికీ బయల్పడకపోవచ్చు. మరి కొందర్లో అడపా దపడా లక్షణాల రూపంలో బయల్పడి, పరీక్షల్లో నిర్ధారణ అవుతూ ఉండొచ్చు. ఇంకొందర్లో ఎటువంటి లక్షణాలూ కనిపించకుండా, అకస్మాత్తుగా రక్తనాళం చిట్లి పరిస్థితి తీవ్రంగా పరిణమించవచ్చు. ఇలా ఎన్యూరిజం వేర్వేరు పరిస్థితుల్లో వేర్వేరు రూపాల్లో బయల్పడుతూ ఉంటుంది.



# స్వేచ్ఛ చనిపోయింది... మానవత్వం కుప్పకూలింది!



స్వేచ్ఛ మృతి పై మీడియాపై ప్రశ్నలు
ఈ స్క్రీన్ వెనక ఉన్న నేనొక యాంకర్‌ను.
ఒక వాయిస్‌ను.
అయితే ఈ రోజు నేను మాటలు చదవడం కాదు...
గొంతును మూటకట్టిన నిశ్శబ్దాన్ని అక్షర రూపం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాను.
స్వేచ్ఛ చనిపోయింది.
ఆమె పేరు స్వేచ్ఛ
ఆమె ఓ వ్యక్తి కాదు...
ఆమె ఓ భావన.
ఆమె ఓ బాధ.
ఆమె ఓ వేదన.
కానీ ఈ సమాజం స్వేచ్ఛను ఎలా చూపిస్తుండంటే
ఒక క్లిప్
ఒక హాష్‌ట్యాగ్
ఒక ట్రెండ్
ఒక కామెడీ.
స్వేచ్ఛ కూతురు చిట్టి తల్లి బాధలో ఉన్నప్పుడు, ఆమె తల్లి గురించి గుచ్చి గుచ్చి ప్రశ్నలు వేసే హక్కు ఎవరు ఇచ్చారు
"నీ తండ్రు ఎవరు?"
"రెండో వ్యక్తి మీ జీవితంలో ఎందుకు వచ్చాడు?"
"వాడు వస్తూ పోతూ ఉంటాడా?"
"నీతో ఎలా మాట్లాడతాడు?"
ఆ పాప నోట మాట రాకుండా చేశారూ,
ఆమె కన్నీరు తుడిచే సమయం కూడా ఇవ్వలేదు.
ఒకరికి బాధ ఎదురైతే
ఆమెను ఓదార్చాల్సిన బాధ్యత మీదే కదా?
కానీ మీరు ఏమి చేశారో తెలుసా?
ఆమె జీవితాన్ని వీక్షణ సంఖ్యల్లో కొలిచారు!
ఆమె బాధను వ్యూస్ కోసం బేరం పెట్టారు!
ఈ సమాజం పిల్లలకూ కనికరం చూపదా
ఆమె జీవితాన్ని మాత్రమే కాదు
ఆమె కన్న పసికందును కూడా వదలలేదు ఈ సమాజం.



ఇంటర్వ్యూలు పేరిట
గూస్‌బన్స్ వచ్చేలా బాధను తిరగలేపే సంభాషణలతో
ఒక చిన్నారి జీవితం గుండె తడిచే రీతిలో ప్రశ్నలులు వేసి ఉక్కిరిబిక్కిరి చేసారు.
ఏమైపోతుంది ఈ బాలిక భవిష్యత్?
మీ డైలాగ్స్, మీ న్యాయాలు, మీ ప్రోగ్రామ్ రేటింగ్స్ అన్నీ ఆ పాప భద్రత కన్నా ముఖ్యం కాదుగా?
మీడియా పాత్ర - అబద్ధాల ఆటలమంటా?
మీడియా అనేది ఓ బహుముఖ భద్రతా వేదిక.
కానీ ఈరోజు ఇది ఏవో రియాలిటీ షోలు చేసే స్టూడియోలాగా మారిపోయింది.
ఒకే విషయంలో, ఒక్కొక్క ఛానల్‌కి ఒక్కొక్క ఇంటర్వ్యూ.
తండ్రికి, తల్లికి, కూతురికి ఒక్కోరకమైన ప్రశ్నలు, ఒక్కో దృక్కోణాలు.
తరువాత వాటినంతా ఎడిట్ చేసి, క్లిప్ చేసి, ఫోర్స్‌గా చుట్టేయడం.
ఆవేదనను స్క్రిప్ట్‌చేసే న్యూస్ ఛానల్స్!
పిచ్చి పిచ్చి ప్రశ్నలు వేసి మా చానలే గొప్ప అని చెప్పుకోవటం
ఇది మీడియాచేసే న్యాయం కాదు. ఇది మానవత్వం మీద జరిగిన అన్యాయం.
మీ వ్యూస్‌కి వెనుక జీవితం ఉంది
వీడియోకు 1 మిలియన్ వ్యూస్ వస్తే, మీ బ్యానర్ పై పూల వర్షం పడుతుంది.
కానీ ఆ 1 మిలియన్ స్క్రీన్‌ల వెనుక,
ఒక తండ్రి తలవంచుకుని ఏడుస్తున్నాడు.
ఒక తల్లి పశ్చాత్తాపంతో కన్నీరు కారుస్తుంది.
ఒక చిన్నారి తన పుట్టుక తప్పని అనుకునే స్థితికి చేరుతోంది.
ఇంత జరుగుతున్నా మీరు మాత్రం
"అవునా? ఇంకో అంగిల్ ఉంది దాన్ని టార్గెట్ చేద్దాం!" అంటారు.
మీరు చావుపై వ్యాపారం చేస్తున్నారు.
మీడియా అంటే ఏమిటి
మీడియా అంటే
బాధను వినిపించే గొంతు కావాలి.
మానవత్వం అద్దంగా నిలిచే స్థానం కావాలి.
అయితే మీరు చేస్తున్నది ఏమిటి?
ఓ అమ్మాయి ఎందుకు చనిపోయిందో తెలుసుకోకుండా,
ఆమె ఎప్పుడు వీడియో పెట్టిందో అనలైజ్ చేస్తారు.
ఆమెని ఎవరు దూరం పెట్టారో కాకుండా,
ఆమె డ్రెస్‌పై మీమ్స్ చేస్తారు.
ఒక మనిషి చనిపోయినప్పుడు,
మీరు ఎందుకు కామెడీ చేస్తున్నారు?
ఇది చావు కాదు, సామూహిక వికృతత
ఈ ఘటన ఆమె వ్యక్తిగతం కాదు.
ఇది సామాజిక అద్దం.
మనం ఎంతగా పతనమయ్యామో చూపించే అక్షర రూపం.



ఆమెను చంపింది ఒకరి మౌనం కాదు,
మీరు చేసిన మీడియో క్లిప్స్ ఆ వీడియోల కింద కామెంట్లు.
స్వేచ్ఛ, ఆమె ఉత్సాహభరితమైన యాంకరింగ్‌తో పాపులర్ అయ్యింది. ఆమె హాజరైన ప్రతి న్యూస్ షోలో ఎనర్జీ ఉండేది. కానీ తెర వెనక ఆమె ఎదుర్కొంటున్న ఒత్తిడులు ఎవరికీ కనిపించలేదు. పర్సనల్‌గా వేదింపులు, వృత్తిపరమైన ఒత్తిడులు కలిసినప్పుడు... ఓ మహిళ, అదీ మీడియా రంగంలో పనిచేసే మహిళ, ఎంతగా లోబడి జీవించాలో మీడియా వాళ్ళకు బాగా తెలుసు.కానీ మీరు ఆమెలోని లోమలనే ఎందుకు చూపిస్తున్నారు?
వ్యూస్ కోసం రేటింగ్ కోసం వెరైటీ థమ్‌నేయిల్స్,మొదటి భర్త రెండవ భర్త కోసం సర్చింగ్ ఎందుకు?
ఆమె గతం గురించి మీకు అవసరమా? సమాజానికి అవసరమా?
మిడియా పరిశ్రమ వెలుగులో కనిపించేదే కానీ, లోతులో మాత్రం ఎన్నో చీకట్లు ఉంటాయి. టైమ్ బౌండ్లు, రేటింగ్స్ ప్రెషర్, సోషల్ మీడియా ట్రోలింగ్... ఇవన్నీ కలిసి ప్రతిదినం యాంకర్స్, జర్నలిస్టులపై భారం పెడుతుంటాయి. ప్రత్యేకంగా మహిళలపై వస్తున్న ద్వంద్వమైన స్త్రీపక్ష దుష్ప్రచారాలు మరింత బాధాకరం.సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ ఎదుర్కుంటున్నారు.ఆమె చిరునవ్వు వెనక వున్న వత్తిడిని పర్సనల్ ఎటాక్‌ను ఎవరు పట్టించుకోరు.కానీ మీడియాలో పని చేస్తున్న మీకు తెలియదా?
స్వేచ్ఛ ఆత్మహత్య ఒక వ్యక్తిగత విషాదమే కాదు, అది సమాజాన్ని ప్రశ్నిస్తున్న సంఘటన. ఆమె కోసం మౌనం పాటించడమే కాదు, మార్పు కోసం ప్రయత్నించడమే నిజమైన నివాళి.
చివరగా: ఒకే ప్రశ్న
మీకు ఈ హక్కు ఎవరు ఇచ్చారు?
ఒకరి వ్యక్తిగత జీవితంలోకి గుచ్చుకు వెళ్లి ఆమెని, ఆమె పసికందును వేదికపై నిలబెట్టి,
కామెడీ చేస్తూ
మీ రేటింగ్స్ పెంచుకునే హక్కు మీకు ఎవరు ఇచ్చారు?
మీడియా ఓ అద్దం అయితే, అది బద్దలవుతుంది.
మీడియా ఓ గౌరవం అయితే, దాన్ని గౌరవించండి.
మీడియా ఓ గొంతు అయితే దాన్ని
మానవత్వంతో నడిపించండి.
ఇది నా వాయిస్ కాదు.
ఇది ఓ సమాజం గుండెలో ఎగసే బాధ.
ఇది ఓ తల్లి నిశ్శబ్ద రోదన.
ఇది ఓ చిన్నారి మనోభావం.
ఇది స్వేచ్ఛకు చివరి వీడ్కోలు కాకూడదనుకునే మనిషి వేదన.
ఆమె బాధని ఎవరితోనూ పంచుకోలేదు .ఆమెలో ని బాధను ఆవేదనను తనలోనే ఉంచుకొని ఆమె కుంగిపోతుంది . తనను తానే ప్రశ్నించుకుంది తాను తప్పు చేస్తున్నానా అని ఆవేదన చెందింది
ఆమె డేర్ అండ్ డాషింగ్ యాంకర్,సెలబ్రిటీ అని అందరికి తెలుసు కానీ ఆమె కూడా మనిషే కదా ఆమెకు కోరికలు ఉంటాయి. ఆమెకు ప్రేమ కావాలి ఆమెకు తోడు కావాలి ఆమెకు ఆసరా కావాలి అనుకోవడం పాపమా నేరమా ఆమె ఒక మనిషిని నమ్మింది తన కోసము ప్రాణాలైనా ఇవ్వాలనుకుంది. ప్రేమించడం తప్పు కాదు కానీ ఒక పిరికివాడిని ఒక నిస్సహాయుడ్ని ఒక వివాహితుల్ని ప్రేమించడం తప్పు అతడు తనకు దక్కడు అనుకుంది కుంగిపోయింది.చివరికి స్వేచ్ఛ తనకు తాను ప్రాణాలర్పించింది . ఇది కరెక్ట్ కాదు జీవితం అక్కడితో ఆగిపోకూడదు జీవితం ఎన్నో గుణపాటాలు నేర్పుతూ ఉందుంది అన్నింటిని ఎర్కుంటూ ముందుకు పోవాలే తప్ప ఆగిపోకూడదు. ఇది కదా సమాజానికి చూపెట్టాల్సింది.

**-షహనాజ్**

# మహిళా సర్వోదయంస్త్రీ శక్తి





సాధారణంగా స్వయం సహాయ సంఘాల మహిళలంటే తాము పొదుపు చేసుకున్న మొత్తానికి తోడు, బ్యాంకు లింకేజీ కింద వచ్చే రుణాలతో కిరాణాషాపులు.. పాడి పశువుల పెంపకం వంటి పనులకు పరిమితమవుతుంటారు. అయితే సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం గంగ్లూర్ గ్రామానికి చెందిన మహిళలు ఓ అడుగు ముందుకేశారు. ఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో గ్రామంలోని 126 మంది మహిళలు సంఘటితమై మూడు కుటీర పరిశ్రమలను స్థాపించారు. సర్వోదయ ఉమెన్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో కంపెనీని రిజిస్ట్రేషన్ చేయించారు. త్వరలోనే స్వయం సహాయక బృంగాల మహిళలు కాస్తా మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగారు.
'సర్వోదయ మంజీరా' బ్రాండ్ పేరుతో చేతితో చేసిన 15 రకాల సబ్బులు తయారు చేస్తున్నారు. 20కిపైగా రసాయనాలతో తయారయ్యే సాధారణ సబ్బులకు భిన్నంగా ఇవన్నీ బొప్పాయి, టమాట వంటి సహజ వనరులతో తయారు చేసినవే కావడం గమనార్హం. ఈ పరిశ్రమల్లో కోల్డ్‌ప్రెస్ వంటనూనెలను కూడా ఉత్పత్తి చేస్తున్నారు. పల్లి, పొద్దుతిరుగుడు, నువ్వుల నూనె, కొబ్బరినూనెలను తయారు చేస్తున్నారు. ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ కూడా చేస్తున్నారు. స్థానికంగా పండే పప్పుదినుసుల ప్రాసెసింగ్, ప్యాకింగ్ చేస్తున్నారు.

**జాతీయ స్థాయి నాణ్యత ప్రమాణాలు..**

బహుళ జాతి సంస్థల ఉత్పత్తులకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యత విషయంలో రాజీ పడటం లేదు. ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా), జీఎంపీ (గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రొడక్ట్) వంటి జాతీయ సంస్థల లైసెన్సులు తీసుకున్నారు. హ్యాండ్‌మేడ్ సబ్బులు వంటి కాస్మోటిక్స్ ఉత్పత్తుల కోసం ఆయుష్ విభాగం నుంచి అనుమతి పొందారు.

**త్వరలో మార్కెట్‌లోకి ఉత్పత్తులు..**

సర్వోదయ ఉత్పత్తులు మార్కెట్‌లోకి తెచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. 2022 జనవరిలోనే ఈ ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రారంభించాలని భావించినప్పటికీ కరోనా థర్డ్‌వేవ్ ప్రభావం కారణంగా మరో పక్షం రోజులు వాయిదా వేయాలని



నిర్ణయించారు. ఇప్పటికే ఈ ఉత్పత్తుల కోసం వినియోగదారుల అభిరుచుల సేకరణ ప్రక్రియను కూడా చేపట్టారు. వారి అభిరుచుల మేరకు తమ ఉత్పత్తుల్లో మార్పు చేర్పులు కూడా చేసినట్లు మహిళలు చెబుతున్నారు.బాధ్యతగా పనిచేస్తున్నాం...
'సర్వోదయ'లో పనిచేసే మేము అందరం ఈ పరిశ్రమలకు ఓనర్లమే. అందరికీ యాజమాన్య వాటా ఉంది. వచ్చే లాభాల్లో డివిడెండ్ వస్తుంది. అందువల్ల బాధ్యతగా పనిచేస్తున్నాం. ఇప్పుడు మేమందరం పప్పుల ప్రాసెసింగ్, నూనెలు తయారు చేయడం నేర్చుకుంటున్నాము. గ్రామంలోనే మా సొంత పరిశ్రమ లో పని చేయడం చాలా ఆనందంగా ఉంది.

**అంకమ్మగారి చిట్టెమ్మ, 'సర్వోదయ' సభ్యురాలు**

**సొంతూరులోనే పని దొరుకుతోంది...**

ఇప్పటివరకు ఇంటిపనికే పరిమితమైన మాకు ఈ పరిశ్రమ వల్ల సొంత ఊరిలోనే పని దొరుకుతోంది. ఈ పరిశ్రమలో మా కుటుంబం పెట్టుబడి ఉండటంతో అందులో పనిచేస్తున్న నేను కార్మికురాలిగా కాకుండా యజమానురాలిగా భావిస్తున్నాను. ప్రస్తుతం నేను సబ్బుల తయారీలో పనిచేస్తున్నాను.

**జంగం శిరీష, 'సర్వోదయ' సభ్యురాలు**

**గ్రామీణాభివృద్ధి సేవలందిస్తున్నాం...**


సర్వోదయ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలు విద్యా, వైద్యం, ఉపాధి, పర్యావరణం వంటి విషయాల్లో ముందుకు సాగేలా ప్రోత్సహిస్తున్నాము. ఐఆర్ఎస్ అధికారులం కలిసి ఇప్పటి వరకు జిల్లాలో ఆరు గ్రామాల్లో కార్యకలాపాలను ప్రారంభించాం. కరస్‌గుత్తి, ఎద్దుమైలారం, మునిపల్లి, మైనంపల్లి, హన్మంతరావుపేట్‌లలో కూడా సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అందరూ బాగుంటేనే మనం బాగుంటాము.. అనే నినాదం తో ముందుకెళుతున్నాం.

**డాక్టర్ సుధాకర్ నాయక్, సర్వోదయ సంస్థ**

**ఐఆర్ఎస్ అధికారుల సహకారం..**

ఆదాయపు పన్ను శాఖ డైరెక్టర్‌గా పనిచేసిన ఆర్‌కే పాలివాల్ అనే ఉన్నతాధికారి ఈ గంగ్లూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఆయన స్ఫూర్తితో మరికొందరు ఐఆర్ఎస్ ఉన్నతాధికారులు సర్వోదయ సంస్థను స్థాపించి ఈ గ్రామంలోని మహిళలను సంఘటితం చేస్తున్నారు. ప్రతిష్ఠాత్మక ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి సంయుక్తంగా మహిళలకు పారిశ్రామిక ఉత్పత్తిలో ఉన్నత స్థాయి శిక్షణ ఇప్పించారు.

## శ్రావణ మాసంలో కొత్త జంట




కొంగుముడి వేసుకొని కొత్త జీవితంలోకి అడుగు పెడుతున్న నూతన దంపతులకు జీవితంపై బోలెడన్ని అంచనాలు ఉంటాయి. తమ జీవన యానం ఆనందంగా సాగాలనీ, ఒకరికొకరు తోడుగా ఉండాలనీ భావిస్తూ ఉంటారు. ఆ ఆశలు పూర్తిస్థాయిలో నెరవేరాలంటే మాత్రం ఈ సూత్రాలు గుర్తుంచుకోండి.. కొత్తజంట మొదటి లక్ష్యం బంధాన్ని బలపరుచుకోవడమే కావాలి. అందుకు కొన్నాళ్ల సమయం పడుతుంది. మూడు నెలలు పట్టొచ్చు, ఆరు మసాలు కావొచ్చు, కొన్నిసార్లు ఏడాది దాటొచ్చు. ఒకరినొకరు త్వరగా అర్థం చేసుకోవాలంటే మీ మధ్య అపార్థాలకు ఏమాత్రం తావివ్వకూడదు. మీ భాగస్వామి ఉద్దేశాన్ని ముందుగానే ఊహించుకోవద్దు. సందేహాలు ఉంటే అడగడం తప్పు కాదు. అది సందేహ నివృత్తి కోసం అడిగినట్టు ఉండాలి కానీ, శల్యపరీక్ష కాకూడదు.
ప్రతిరోజూ ప్రశాంతంగా గడవాలని కోరుకోవాలి. అందుకోసం మీ భాగస్వామి నుంచి ఏం ఆశిస్తున్నారో.. వాళ్లకూ మీరు అదే అందించాలి. సంతోషాలనే కాదు, బాధ్యతలనూ గుర్తించడం అవసరం. అలకల వరకు ఓకే కానీ, గొడవలకు దారి తీయొద్దు. కోపతాపాలు పొడచూపినా.. మాటలకు కళ్లెం వేయద్దు. మౌనం పరిష్కారం కాకపోగా, మరో సమస్యకు దారితీయొచ్చు. అందుకే మనసారా మాట్లాడుకుంటూ సమస్యను పరిష్కరించుకునే ప్రయత్నం చేయండి.
భాగస్వామికి సరైన ప్రాధాన్యం ఇవ్వడం తప్పనిసరి. మీ ఆలోచనలు, ఆశయాలు వారితో పంచుకోండి. వారి సహకారం ఆశించండి. అదే సమయంలో వారి లక్ష్యాలేమిటో తెలుసుకోండి. ఆ లక్ష్యసాధనలో తన వెంట ఉంటానని నమ్మకంగా చెప్పండి. అప్పుడు ఇద్దరి మాట, బాట ఒకటవుతాయి. ఒంటరిగా డీల్ చేస్తే తేలికైన పని కూడా జటిలం అవుతుంది. జంటగా కష్టపడితే.. కష్టతరమైన పనికూడా తేలిక అవుతుందని మర్చిపోకండి.





# మారనున్న రూల్స్.. ఈ విషయాలు తప్పక తెలుకోండి..



**న్యూఢిల్లీ-నవభూమి:**జులై 1వ తేదీనుంచి మనీ రూల్స్ మారనున్నాయి. యూపీఐ చార్జ్ బ్యాక్, ఆధార్ - పాన్, తత్కాల్ టికెట్స్ బుకింగ్ రూల్స్ మారనున్నాయి. పాన్ కార్డు తీసుకోవడానికి.. తత్కాల్ టికెట్స్ బుక్ చేసుకోవడానికి ఆధార్ తప్పనిసరి కానుంది. జులై 1వ తేదీనుంచి అమలుకానున్న కొత్త రూల్స్ ఏంటి? ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా యూపీఐ చార్జ్ బ్యాక్ రూల్స్‌లో మార్పులు తీసుకురానుంది. ఇప్పటి వరకు చార్జ్ బ్యాక్ రిక్వెస్ట్ తిరస్కరణకు గురైతే బ్యాంకు ఎన్‌పీసీఐని సంప్రదించాల్సి వస్తోంది. అయితే, జులై 1వ తేదీ నుంచి ఎన్‌పీసీఐ జోక్యం ఉండదు. ఎన్‌పీసీఐ ఆమోదం లేకుండానే బ్యాంకులు చార్జ్ బ్యాక్‌ను ప్రాసెస్ చేయనున్నాయి. జులై ఒకటవ తేదీనుంచి కొత్త పాన్ కార్డు కోసం ఆధార్ కార్డు తప్పని సరికానుంది. పాన్ కార్డు తీసుకోవాలంటే.. ఆధార్ వెరిఫికేషన్ తప్పని సరి అని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (%జదీఱ%) స్పష్టం చేసింది.తత్కాల్ టికెట్ బుకింగ్ ..జులై 1వ తేదీ నుంచి తత్కాల్ టికెట్ బుకింగ్స్ రూల్స్‌లో మార్పులు రానున్నాయి. ఐఆర్‌టీసీటీ వెబ్ సైట్ లేదా ఐఆర్‌టీసీటీ యాప్ ద్వారా తత్కాల్ టికెట్స్ బుకింగ్ చేసుకోవాలంటే ఆధార్ వెరిఫికేషన్ తప్పని సరికానుంది. జులై 15వ తేదీనుంచి వన్ టైమ్ పాస్‌వర్డ్ తప్పని సరి అవ్వనుంది. టికెట్లు బుకింగ్ చేసుకునే సమయంలో ప్రయాణికుల ఫోన్లకు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేస్తేనే టికెట్లు బుక్ అవుతాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్ సోమవారం 30 । జూన్ । 2025

## ఈ అలవాట్లు మీ ఆర్థిక జీవితాన్ని నాశనం చేస్తాయ్.. జాగ్రత్త



**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు కష్టపడి సంపాదిస్తున్నారు. కానీ మీ బ్యాంక్ బ్యాలెన్స్ మాత్రం పెరగడం లేదు. నిజం ఏమిటంటే, మీరు ఎంత సంపాదిస్తారనేది మాత్రమే కాదు, మీ డబ్బును ఎలా నిర్వహిస్తారనేది కూడా చాలా ముఖ్యం. మీ రోజువారీ ఆర్థిక అలవాట్లు, చాలా సందర్భాలలో సాధారణం అని అనుకుంటారు. కానీ అవి మీ ఆర్థిక స్వేచ్ఛను నిశ్శబ్దంగా దెబ్బతీస్తాయి. ఆకస్మిక కొనుగోళ్ల నుంచి బడ్జెట్‌ను పట్టించుకోకపోవడం వరకు మిమ్మల్ని ఆర్థికంగా వెనక్కి నెట్టే కొన్ని చెడు డబ్బు అలవాట్ల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

**1. ఆకస్మిక కొనుగోళ్లు**

ఆకస్మిక కొనుగోళ్లు మీ ఆదాయాన్ని త్వరగా ఖాళీ చేస్తాయి. రాత్రిపూట ఆన్‌లైన్ ఆర్డర్‌లు, సేల్‌లలో కొనుగోళ్లు లేదా భావోద్వేగ కొనుగోళ్లు క్రమంగా మీ ఆదాయాన్ని తగ్గిస్తాయి. ఈ సమస్యను అధిగమించడానికి అవసరం లేని వస్తువులను కొనే ముందు ఒక రోజు వేచి ఉండండి. ఇది మీ నిర్ణయాన్ని మార్చుకునే ఛాన్స్ ఇస్తుంది.

**2. ఖర్చులను ట్రాక్ చేయకపోవడం**

మీ ఖర్చులను ట్రాక్ చేయకపోతే, వాటిని నియంత్రించడం చాలా కష్టం. కాఫీ, టేక్ అవుట్ వంటి చిన్న ఖర్చులు గుర్తించకుండానే పెరిగిపోతుంటాయి. ఇవి ఆదా చేయడాన్ని కష్టతరం చేస్తాయి. ఒక సాధారణ బడ్జెట్ యాప్ ఉపయోగించడం ద్వారా మీ డబ్బు ఎక్కడికి వెళుతుందో ఈజీగా తెలుసుకోవచ్చు.

**3. క్రెడిట్ కార్డ్ డ్యూ మాత్రమే చెల్లించడం**

క్రెడిట్ కార్డ్ మినిమం డ్యూ మాత్రమే చెల్లించడం అనేది మిమ్మల్ని అప్పుల చక్రంలో చిక్కుకునేలా చేస్తుంది. ఆ క్రమంలో మిగిలిన బకాయి మొత్తంపై సంవత్సరానికి 36% నుంచి 48% వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి మినిమం కంటే ఎక్కువ చెల్లించడానికి ప్రయత్నిస్తే మొత్తం బకాయిని త్వరగా క్లియర్ చేసుకోవచ్చు.

**4. అత్యవసర నిధి లేకపోవడం**

అత్యవసర నిధి లేకపోతే వైద్య బిల్లులు లేదా కారు మరమ్మత్తు వంటి ఊహించని ఖర్చులు మీ ఆర్థిక స్థితిని దెబ్బతీస్తాయి అప్పుల్లోకి నెట్టేస్తాయి. మూడు నుంచి ఆరు నెలల అత్యవసర ఖర్చుల కోసం ఒక ప్రత్యేక నిధిని సృష్టించుకోండి.

**5. అనవసర సబ్‌స్క్రిప్షన్‌లు**

స్ట్రీమింగ్, యాప్‌లు లేదా మెంబర్‌షిప్‌ల వంటి ఆటో-రెన్యూ సబ్‌స్క్రిప్షన్‌లు మీ బడ్జెట్‌ను నిశ్శబ్దంగా ఖాళీ చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా సమీక్షించండి. ఉపయోగించని వాటిని రద్దు చేయండి.

**6. భావోద్వేగ ఖర్చు**

భావోద్వేగ ఖర్చు తాత్కాలిక ఉపశమనం ఇవ్వవచ్చు. కానీ ఇది దీర్ఘకాలికంగా ఆదాయ నష్టానికి దారితీస్తుంది. షాపింగ్‌కు బదులుగా, వ్యాయామం లేదా స్నేహితులతో సమయం గడపడం వంటి ఉచిత ఒత్తిడి నివారణ చర్యలను ఎంచుకోండి.

**7. ఆర్థిక లక్ష్యాలు లేకపోవడం**

స్పష్టమైన ఆర్థిక లక్ష్యాలు లేకపోతే, డబ్బు సులభంగా చేజారిపోతుంది. ఇల్లు కొనడం, రిటైర్మెంట్ లేదా వ్యాపారం ప్రారంభించడం వంటి లక్ష్యాలు మీ ఖర్చులను క్రమంగా తగ్గిస్తాయి.

## వరుసగా మూడో రోజు తగ్గిన బంగారం ధరలు, ఇక వెండి..



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో పెళ్లిళ్లు, పండుగలు, పెట్టుబడుల కోసం బంగారం కొనుగోలు ఒక సంప్రదాయంగా మారింది. వీటి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఈ క్రమంలోనే నేడు (జూన్ 29, 2025) గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 6.40 గంటలకు హైదరాబాద్, విజయవాడలో బంగారం ధరలు కొంత తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.590 తగ్గి రూ.97,420కి చేరగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.89,300 వద్ద స్థిరపడింది. ఈ మార్పులు బంగారం కొనుగోలుదారులు, పెట్టుబడిదారులకు కొంత ఊరటనిస్తాయని చెప్పవచ్చు.

ఇదే సమయంలో ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.97,570కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.89,450కి చేరింది. మరోవైపు చెన్నై, ముంబయి, బెంగళూరు, కేరళ, కటక్ ప్రాంతాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.97,420 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసడి ధర రూ.89,300గా ఉంది.

**నేటి వెండి ధరలు**

ఇక నేటి వెండి ధరల విషయానికి వస్తే మాత్రం నిన్నటితో పోల్చుకుంటే మార్పు లేకుండా ఉన్నాయి. ఈ క్రమంలో కిలో వెండి ధర హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, చెన్నై ప్రాంతాల్లో రూ.1,17,800గా ఉండగా, ఢిల్లీ, ముంబై, బెంగళూరు, పూణే, వడోదర, పాట్నా, సూరత్, మైసూర్, నాగ్‌పూర్ ప్రాంతాల్లో కేజీ వెండి రేటు రూ.1,07,800 స్థాయిలో ఉంది.

**బంగారంలో ఏది బెస్ట్**

24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. ఇది పెట్టుబడులు, బంగారం నాణేలు, బిస్కెట్ల కోసం మంచి ఎంపికగా ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం ఆభరణాల తయారీకి ఎక్కువగా ఉపయోగిస్తారు. దీనిలో కొంత ఇతర లోహాలను కలుపుతారు. ఒకవేళ మీరు ఆభరణాల కోసం బంగారం కొనాలనుకుంటే, 22 క్యారెట్ల బంగారం ఎంచుకోవడం మంచిది. ఇది రోజువారీ ఉపయోగానికి అనుకూలంగా ఉంటుంది.బంగారం కొనుగోలు చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. బంగారం స్వచ్ఛతను ధృవీకరించే హాల్‌మార్క్ సర్టిఫికేట్‌ను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. రేట్లు వివిధ జ్యువెలరీ షాపుల్లో ఎలా ఉన్నాయో తెలుసుకోవాలి. 22 క్యారెట్ల ఆభరణాల కొనుగోలు సమయంలో మేకింగ్ ఛార్జీలను పరిశీలించాలి. ఎందుకంటే ఇవి ఒక షాపు నుంచి మరో షాపుకు మారుతాయి.

# రూ.1399కే విమాన ప్రయాణం.. స్పెషల్ సేల్




**న్యూఢిల్లీ-నవభూమి:** విమాన ప్రయాణం అంటే ఖర్చుతో కూడుకున్న పని. టికెట్ ధరలు వేలు, లక్షల్లో ఉంటాయి. దీంతో చాలా మంది విమాన ప్రయాణం చేయాలని ఉన్నా వెనకడుగు వేస్తుంటారు. ఒక్కసారైనా విమానంలో వెళ్లాలనుకునే వారు టికెట్ ధరలు చూసి మనసు మార్చుకుంటుంటారు. అయితే, అలాంటి వారందరికీ కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఆఫర్లు మంచి అవకాశం కల్పిస్తుంటాయి. విమాన సంస్థలు ప్రత్యేక రోజులు, పండగలు, సీజన్లలో భారీ తగ్గింపుతో ఎంపిక చేసిన రూట్లలో తక్కువ ధరలకే విమాన ప్రయాణం కల్పిస్తాయి. అలా దేశీయ ప్రముఖ విమానయాన సంస్థల్లో ఒకటైన ఆకాశ ఎయిర్ స్పెషల్ సేల్ తీసుకొచ్చింది. పే డే సేల్‌పేరుతో ఈ ప్రత్యేక ఆఫర్ అందిస్తోంది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.ఆకాశ ఎయిర్ తీసుకొచ్చిన పే డే సేల్ ద్వారా దేశీయ మార్గాల్లో ఎంపిక చేసిన రూట్లలో టికెట్ ధరలు రూ.1399 నుంచే మొదలవుతున్నాయి. ఇక ఇంటర్నేషనల్ మార్గాల్లో టికెట్ రేట్లపై 20 శాతం వరకు డిస్కౌంట్ కల్పిస్తోంది. అందుకు టికెట్ బుకింగ్ సమయంలో ప్రోమో కోడ్ ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ పే డే సేల్ జూన్ 27, 2025 రోజునే మొదలైంది. జులై 1, 2025 అర్ధ రాత్రి వరకు అందుబాటులో ఉంటుంది. ఆకాశ ఎయిర్ అధికారిక వెబ్‌సైట్, యాప్, గుర్తింపు పొందిన ట్రావెల్ ఏజెంట్ల ద్వారా టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చు. వన్-వే టికెట్ ధర రూ.1399 నుంచే మొదలవుతున్నట్లు కంపెనీ తెలిపింది.

ఈ ఆఫర్ ద్వారా టికెట్లు బికింగ్ చేసుకుని జనవరి, 2026 వరకు ఎప్పుడైనా ప్రయాణం చెయవచ్చు. అయితే, కొన్ని బ్లాకౌంట్ టైమింగ్స్ చూసించింది విమాన సంస్థ. ఆ సమయాల్లో ఈ ఆఫర్ వర్తించదు. అందుకు అనుగుణంగా టికెట్లు బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆగస్టు 13, 205 నుంచి ఆగస్టు 14, 2025 వరకు ఆఫర్ వర్తించదు. అలాగే ఆగస్టు 17-18, సెప్టెంబర్ 25-అక్టోబర్ 5 వరకు, అక్టోబర్ 17-19 వరకు, అక్టోబర్ 24- 27 వరకు, డిసెంబర్ 24 నుంచి జనవరి 4 మధ్య వర్తించదు.అలాగే ఆకాశ ఎయిర్ టికెట్ ధరలకు మాత్రమే ఈ ఆఫర్ వర్తిస్తుంది. విమాన సంస్థ ప్రకటించిన ప్రత్యేక టికెట్లకు వర్తించదు. అలాగే టికెట్ బుకింగ్ అనేది ప్రయాణానికి కనీసం 7 రోజుల ముందుగా చేయాల్సి ఉంటుంది. అలాగే జులై 4, 2025 ముందు ప్రయాణం చేసేందుకు వీలు లేదు. అలాగే బ్లాకౌట్ సమయంలో సైతం ఆఫర్ వర్తించదని గుర్తుంచుకోవాలి. ఈ ఆఫర్ అనేది అడల్ట్, చైల్డ్ ప్రయాణికులకు మాత్రమే వర్తిస్తుంది. ఇతర ప్రత్యేక కేటగిరీల్లోని వారికి వర్తించదు. పూర్తి వివరాలకు ఆకాశా ఎయిర్ అధికారిక వెబ్‌సైట్లోకి వెళ్లి తెలుసుకోవచ్చు.

## ఇదీ ఆఫర్ అంటే.. 1 షేరు కొంటే మరో 2 షేర్లు ఉచితం



**న్యూఢిల్లీ-నవభూమి:**స్మాల్ క్యాప్ కేటగిరి, ఇండస్ట్రియల్ పంప్స్ రంగానికి చెందిన ప్రముఖ కంపెనీ రోటో పంప్స్ లిమిటెడ్ తమ వాటాదారులకు డబుల్ ధమాకా ఆఫర్ తీసుకొచ్చింది. కంపెనీ బోర్డు డైరెక్టర్లు ఇటీవలే సమావేశమై బోనస్ షేర్లు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. ఈ బోనస్ షేర్ల జారీ రికార్డు తేదీని కంపెనీ ప్రకటించింది. బోనస్ ఇష్యూ ప్రకారం 1 షేరు కొనుగోలు చేస్తే ఏకంగా 2 షేర్లు ఉచితంగా లభిస్తాయి. అంతే కాదు ఆపైన డివిడెండ్ సైతం చెల్లిస్తున్నారు. ఈ ప్రకటనతో ఈ కంపెనీ స్టాక్ ఫోకస్ లోకి వచ్చింది.కంపెనీ ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం.. తమ షేర్ హెూల్డర్లకు 2:1 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేసేందుకు బోర్డు డైరెక్టర్లు సిఫారస్ చేశారు. అంటే రికార్డు తేదీ నాటికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేరు కొనుగోలు చేసినట్లయితే వారికి అదనంగా రూ. 1 ఫేస్ వ్యాల్యూ ఉండే 2 ఈక్విటీ షేర్లను ఉచితంగా బోనస్ రూపంలో ఇస్తారు. ఇక ఈ బోనస్ షేర్ల జారీకి అర్హులైన షేర్ హెూల్డర్లను నిర్ణయించేందుకు రికార్డు తేదీని జులై 11, 2025గా నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది.అలాగే, 2025 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1 ఫేస్ వ్యాల్యూ ఉన్న ఒక్కో షేరుకు 80 శాతం మేర అంటే రూ. 0.80 చొప్పున ఫైనల్ డివిడెండ్ ఇచ్చేందుకు కంపెనీ బోర్డ్ ఆమోదం తెలిపింది. ఈ ఫైనల్ డివిడెండ్ అర్హులైన వాటాదారుల్ని నిర్ణయించేందుకు రికార్డు తేదీని సైతం జులై 11గా కంపెనీ నిర్ణయించింది.

శుక్రవారంతో ముగిసిన స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్లో రోటో పంప్స్ షేరు ధర 0.28 శాతం నష్టపోయి చివరకు రూ. 286.50 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 373.30, కనిష్ఠ ధర రూ. 175.25 వద్ద ఉన్నాయి. గత వారంలో ఈ షేరు 3 శాతం లాభాన్ని అందించింది. గత నెల రోజుల్లో 7 శాతం లాభాన్ని ఇచ్చింది. గత ఆరు నెలల్లో 2 శాతం లాభపడింది. గత ఏడాది కాలంలో 9 శాతం నష్టపోయింది. గత ఐదేళ్లలో మాత్రం 165 శాతం లాభాన్ని అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 1800 కోట్లుగా ఉంది.ఈ కథనం కేవలం సమాచారం కోసమే. పెట్టుబడులు పెట్టాలని ఎవరినీ ప్రోత్సహించడం లేదు. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అవగాహన లేకుండా దిగితే మొత్తం కోల్పోయే ప్రమాదం ఉంటుందని గమనించాలి.

# ఉద్యోగులకు గుడ్‌న్యూస్

## రూ.50 వేల నుంచి రూ.70వేలకు పెరగనున్న జీతాలు!




**న్యూఢిల్లీ-నవభూమి:**ఉద్యోగులకు పెన్షనర్లకు త్వరలోనే కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించనుంది. 2026, జనవరి నెలలో 8వ వేతన సంఘం అమలులోకి తీసుకురానుంది కేంద్రం. ఇప్పటికే వేతన సంఘంపై ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. కొత్త వేతన సంఘం అమలులోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల జీతాలు పెన్షన్లు పెరగుతాయి. ఈసారి ఉద్యోగుల జీతాలు భారీగా పెరుగుతాయన్న అంచనాలు ఉన్నాయి. కోట్లాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఎనిమిదో వేతన సంఘం వరాలు కురిపించనుంది. ఆర్థిక పరిస్థితులపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అమలు కాబోతున్న ఎనిమిదవ వేతన సంఘంలోని ప్రధాన మార్పులు తెలుసుకుందాం.2026, జనవరి నుంచి కొత్త వేతన సంఘం అమలులోకి రానుంది. ఈ కొత్త పే కమిషన్‌తో సుమారు ఒక కోటి మంది ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు లబ్ధి చేకూరుతుంది. ముఖ్యంగా 36 లక్షలకు పైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు మేలు చేకూర్చనుంది. గతంలో అమలు చేసిన ఏడో వేతన సంఘంలో ఉద్యోగులు, పెన్షనర్లకు గరిష్ఠ స్థాయిలో జీతాలు, పెన్షన్లు పెరిగిన సంగతి తెలిసిందే. ఈ పది ఏళ్లలో ఆర్థిక రంగంలో అనేక మార్పులు వచ్చాయి. జీవిన వ్యయాలు భారీగా పెరిగాయి. దీంతో ఉద్యోగులు ఎనిమిదో వేతన సంఘంపై కోటి ఆశలు పెట్టుకున్నారు.

ఎనిమిదవ వేతన సంఘంలో ఫిట్మెంట్ 2.28 నుంచి 2.86 పరిధి ఉండనుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఈ ఫిట్‌మెంట్ ద్వారానే బేసిక్ వేతనాలు నిర్ణయిస్తారు. అయితే ఏడో వేతన సంఘంలో ఫిట్మెంట్ ఫ్యాక్టర్ 2.57గా ఉంది. దీంతో మూల వేతనం రూ.7,000 నుంచి రూ. 18,000కు పెరిగింది. ఈ సారి ఫిట్మెంట్ ఫ్యాక్టర్ గతంలో కంటే కాస్త ఎక్కువే ఉంటుందని అంచనాలు ఉన్నాయి. దీంతో బేసిక్ శాలరీ అనేది రూ. 50,000 అనుకుంటే అది రూ. 70,000 చేరనుంది. అంటే సుమారు 40- 50 శాతం వరకు మూల వేతనం పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.బేసిక్ శాలరీ 50 శాతం వరకు పెరిగినట్లయితే కోటి మంది ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరనుంది.

ఈ ఎనిమిదవ పే కమిషన్‌పై భారీ ఆశలు పెట్టుకున్నారు ఉద్యోగులు ఇప్పటికే ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటు, నిబంధనలు, మార్గదర్శకాలపై చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు.. 8వ వేతన సంఘం అమలు ఆలస్యం కానుందన్న వాదనలూ వినిపిస్తున్నాయి. జనవరి నాటికి పూర్తి స్థాయిలో పనులు పూర్తి కాకపోవచ్చని, దీంతో మరో ఆరు నెల వరకు ఆగాల్సి రావచ్చంటున్నారు. మరి చూడాలి ఎప్పుడు అమలులోకి తెస్తారనేది.

# వారెన్ బఫెట్ గొప్ప మనసు

## ఒకేసారి రూ. 50 వేల కోట్లు దానం.. మొత్తం రూ. 5 లక్షల కోట్లు!



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ ప్రఖ్యాత పెట్టుబడి దారు వారెన్ బఫెట్ తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఆయన ఒకేసారి రూ. 50 వేల కోట్ల విలువైన షేర్లను విరాళంగా ఇచ్చారు. బఫెట్ తన బెర్క్‌షైర్ హాత్‌వే స్టాక్‌లో 6 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను శుక్రవారం విరాళంగా ఇచ్చారు. ఈ విరాళం గేట్స్ ఫౌండేషన్‌తో పాటు బఫెట్ కుటుంబ సభ్యులు నడుపుతున్న స్వచ్ఛంద సంస్థలకు వెళ్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి ఇంత పెద్ద మొత్తాన్ని విరాళంగా ఇవ్వడం విశేషం. వారెన్ బఫెట్ తన సంపదలో కొంత భాగాన్ని చాలా కాలంగా దానం చేస్తున్నారు. ఈ విరాళంలో మొత్తం 12.36 మిలియన్ బెర్క్‌షైర్ క్లాస్ షేర్లు ఉన్నాయి. వీటిని వివిధ సంస్థలకు ఈ విధంగా పంపిణీ చేశారు.- సుసాన్ థాంప్సన్ బఫెట్ ఫౌండేషన్: 943,384 షేర్లు (ఈ ఫౌండేషన్‌ను బఫెట్ మొదటి భార్య సుసాన్ థాంప్సన్ బఫెట్ పేరు మీద స్థాపించారు. ఇది రిప్రొడక్టివ్ హెల్త్‌కు నిధులు సమకూరుస్తుంది. దీనికి బఫెట్ కుమార్తె సూసీ బఫెట్ నేతృత్వం వహిస్తున్నారు).- హెూవార్డ్ జీ. బఫెట్ ఫౌండేషన్, షెర్వుడ్ ఫౌండేషన్, నోవో ఫౌండేషన్: ఈ మూడు సంస్థ లకు ఒక్కొక్క దానికి 660,366 షేర్లు చొప్పున కేటాయించారు. బఫెట్ పిల్లలు హెూవార్డ్, సుసీ, పీటర్ ఈ సంస్థలను చూసుకుంటారు.షెర్వుడ్ ఫౌండేషన్ నెబ్రాస్కాలోని లాభాపేక్ష లేని సంస్థలకు, బాల్య విద్యకు సహాయం చేస్తుంది. హెూవార్డ్ జీ. బఫెట్ ఫౌండేషన్ ప్రపంచంలో ఆకలిని తగ్గించడానికి, మనుషుల అక్రమ రవాణాను అరికట్టడానికి, ఘర్షణలను తగ్గించడానికి కృషి చేస్తుంది. నోవో ఫౌండేషన్ అట్టడుగు వర్గాల బాలికలు, మహిళలు, స్వదేశీ సముదాయాల అభివృద్ధి కోసం పనిచేస్తుంది.ఈ విరాళంతో వారెన్ బఫెట్ ఇప్పటివరకు స్వచ్ఛంద సంస్థలకు దానం చేసిన మొత్తం సంపద 60 బిలియన్ డాలర్లు దాటింది. అంటే దాదాపు రూ. 5 లక్షల కోట్లకుపైనే అన్నమాట. ఇది నిజంగా గొప్ప విషయం. గతంలో జూన్‌లో ఆయన 5.3 బిలియన్ డాలర్లు, నవంబర్‌లో 1.14 బిలియన్ డాలర్లు దానం చేశారు.ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకారం, శుక్రవారం విరాళానికి ముందు బఫెట్ నికర సంపద 152 బిలియన్ డాలర్లుగా ఉంది. ఆయన ప్రపంచంలో ఐదో సంపన్న వ్యక్తిగా ఉన్నారు. ఈ 6 బిలియన్ డాల ర్ల విరాళం తర్వాత ఆయన ఆరో స్థానానికి చేరుకున్నారు. 94 ఏళ్ల వారెన్ బఫెట్ 2006 నుంచి తన సంపదను దానం చేయడం మొదలుపెట్టారు. నిరుడు ఆయన తన వీలునామాను మార్చారు. దాని ప్రకారం ఆయన మరణం తర్వాత మిగిలిన సంపదలో 99.5 శాతం ఒక స్వచ్ఛంద ట్రస్ట్‌కు వెళ్తుంది. ఆయన పిల్లలు సుసీ (71), హెూవార్డ్ (70), పీటర్ (67) ఈ ట్రస్ట్‌ను నిర్వహిస్తారు. ఈ ట్రస్ట్ 10 సంవత్సరాలలో ఈ సంపదను పంపిణీ చేయాలి. దీనికి సంబంధించిన నిర్ణయాలను ముగ్గురు పిల్లలు కలిసి తీసుకోవాలి. గేట్స్ ఫౌండేషన్‌కు విరాళాలు.. తన మరణం తర్వాత ఆగిపోతాయని బఫెట్ గతంలోనే చెప్పారు.వారెన్ బఫెట్ 1965 నుంచి.. నెబ్రాస్కాలోని ఒమాహా కేంద్రంగా బెర్క్‌షైర్ హాత్‌వేను నడుపుతున్నారు. ఈ సంస్థ విలువ 1.05 ట్రిలియన్ డాలర్లు. ఇది గీకో కార్ ఇన్సూరెన్స్, బీఎన్ఎస్ఎఫ్ రైల్వే వంటి దాదాపు 200 వ్యాపారాలను కలిగి ఉంది. అంతేకాకుండా యాపిల్ అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి పెద్ద కంపెనీల స్టాక్‌లలో కూడా పెట్టుబడులు పెట్టింది. విరాళాలు ఇచ్చిన తర్వాత కూడా బఫెట్‌కు బెర్క్‌షైర్ హాత్‌వేలో 13.8 శాతం వాటా ఉంది.

## రూ. 12,000 నెలవారీ పెట్టుబడితో ఇలా రూ. 10 కోట్లు పొందండి..



**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు కొంత నెలవారీ పెట్టుబడితో కోట్ల రూపాయలు ఎలా సృష్టించాలని ఆలోచిస్తున్నారా. అయితే దీని కోసం సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే దీనిలో మార్కెట్ హెచ్చుతగ్గుల గురించి ఆందోళన చెందకుండా మీరు సంపదను పెంచుకోవచ్చు. దీని ద్వారా నెలకు రూ. 12,000 ఇన్వెస్ట్ చేయడం ద్వారా, ఏకంగా 10 కోట్ల రూపాయలు దక్కించుకునే ఛాన్సుంది. మీరు దీన్ని సాధించాలంటే అనుకున్న ప్రకారం పెట్టుబడులు పెట్టాలి. అది ఎలా అనే విషయాలను ఇప్పుడు చూద్దాం.

సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ అనేది మీరు మ్యూచువల్ ఫండ్లలో క్రమం తప్పకుండా ఒక పెట్టుబడి మొత్తాన్ని ఇన్వెస్ట్ చేయడానికి అనుమతించే పథకం. దీనిలో మీరు రోజూ, వారం, నెలవారీ, త్రైమాసికంగా లేదా సంవత్సరానికి ఒకసారి పెట్టుబడి చేయవచ్చు. ఈ పథకం అద్భుతమైన విషయం ఏమిటంటే, మీరు కేవలం రూ. 100 వంటి చిన్న మొత్తంతో కూడా పెట్టుబడిని ప్రారంభించవచ్చు.

మీ బ్యాంకు ఖాతా నుంచి నిర్దిష్ట మొత్తం ఆటోమేటిక్‌గా డెబిట్ అవుతుంది. అది మీరు ఎంచుకున్న మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడిగా చేరుతుంది. సిప్ విధానంలో కాంపౌండింగ్ పద్ధతిలో మీ పెట్టుబడి పెరుగుతుంది. అంటే మీ పెట్టుబడి ప్రధాన మొత్తంపై మాత్రమే కాకుండా, ఆ మొత్తంపై వచ్చే లాభాలపై కూడా రాబడి వస్తుంది. దీనిలో తొందరగా పెట్టుబడి ప్రారంభించడం ద్వారా దీర్ఘకాలంలో భారీ మొత్తాలను పొందవచ్చు

**ఏన్నేళ్లు చేయాలి..**

మీరు రూ. 10 కోట్ల మొత్తాన్ని దక్కించుకోవాలంటే నెలకు రూ. 12,000ను 39 ఏళ్ల పాటు ఇన్వెస్ట్ చేయాల్సి (%×అజవర్ఎవత్ ుఅజూం%) ఉంటుంది. ఇక్కడ వార్షిక వడ్డీ రేటు 12 శాతం చొప్పున లెక్కించుకంటే మీకు రూ. 10,47,88,977 లభిస్తుంది. అంటే మీరు 39 ఏళ్లలో చేసిన పెట్టుబడి రూ. 56,16,000 కాగా, మీకు రూ. 10 కోట్లకుపైగా వస్తాయి. ఇక్కడ మీకు వడ్డీ రూపంలోనే రూ. 9,91,72,977 లభిస్తాయి. తక్కువ వయస్సులో ఉన్నప్పుడు ఈ విధానం పాటిస్తే దీర్ఘకాలంలో భారీ మొత్తాలను పొందవచ్చు. ఇదే విధానంలో 30 సంవత్సరాలలో రూ. 12,000 నెలవారీ %ూఖ% చేస్తే, మీకు రూ. 3,69,71,679 వచ్చే ఛాన్సుంది. ఇక్కడ మీరు చేసిన పెట్టుబడి రూ. 43,20,000.

## ఆరోగ్య బీమా జాగ్రత్తలతో మరింత ధీమా

**న్యూఢిల్లీ-నవభూమి:**వయసుతో పాటు ఆరోగ్య సమస్యలూ పెరిగిపోతున్నాయి. ఈ ఖర్చుల భారం తప్పించుకోవాలంటే ఆరోగ్య బీమానే గతి. లేకపోతే ఇల్లూ,ఒళ్లూ గుల్లే. అలా అని ఏజెంట్లు చెప్పే మాటలు నమ్మి ఎడాపెడా ఆరోగ్య బీమా పాలసీలు తీసుకోకూడదు. అలా చేస్తే కష్ట సమయాల్లో అక్కరకు రాకపోగా మన జేబుకే చిల్లు పడే ప్రమాదం ఉంది.చాలా మంది ఏ మాత్రం ఆలోచించకుండానే ఆరోగ్య బీమా పాలసీలు తీసుకుంటున్నారు. పాలసీ షరతులు, పరిమితుల గురించి పెద్దగా తెలుసుకోకుండానే ఏజెంట్లు చెప్పే మాటలు నమ్మి పాలసీలు తీసుకుంటున్నారు. పాలసీ తీసుకున్నాం, ఇక ఏ ఆరోగ్య సమస్య వచ్చినా బీమా కంపెనీనే భరిస్తుందనే భ్రమల్లో ఉంటున్నారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లోనూ ఆరోగ్య బీమా పాలసీలు అందుబాటులో ఉన్నాయి.దీంతో చాలా మంది స్విగ్గీ, జొమాటాలో బిర్యానీ లేదా ఇతర తినుబండారాలు ఆర్డర్ చేసినంత ఈజీగా ఆరోగ్య బీమా పాలసీలు కొనేస్తున్నారు. ఆ పాలసీ షరతులు ఏంటి? కవరేజీ పరిమితులు, మినహాయింపుల గురించి ఏమాత్రం అర్థం చేసుకోవడం లేదు. దీంతో ఆరోగ్యం దెబ్బతిని ఆస్పత్రిలో చేరేటప్పుడు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ పరిమితులు, మినహాయింపులను అడ్డుపెట్టుకుని బీమా కంపెనీలూ క్లెయిమ్స్‌కు సారీ చెబుతున్నాయి. ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే ఆరోగ్య బీమా పాలసీ తీసుకునేటప్పుడే జాగ్రత్తలు తీసుకోవటం తప్పనిసరి. అవేమిటంటే..ఆరోగ్య బీమా అనేది ఒక భరోసా. అయితే వ్యాపారం పెంచుకునేందుకు కంపెనీల ఏజెంట్లు ఇప్పుడు దీన్ని కూడా వస్తువులను అమ్మినట్టు అమ్మేస్తున్నారు. పాలసీ తీసుకునే వ్యక్తికి పెద్దగా అవగాహన లేకపోతే లేని ప్రయోజనాలను ఉన్నట్టు చెప్పి మరీ అంటగడుతున్నారు. కాబట్టి కొత్తగా ఆరోగ్య బీమా తీసుకునే వ్యక్తి లేదా వ్యక్తులు పాలసీ గురించి పూర్తిగా అవగాహన చేసుకున్నాకే పాలసీ తీసుకోవడం మంచిది. ఇందుకోసం పాలసీ షరతులు, కవరేజీ పరిమితులు, మినహాయింపులను ఒకటికి రెండు సార్లు చదివి అర్థం చేసుకోవాలి. ఒకవేళ అర్థంగాకపోతే ఎవరైనా ఆర్థిక సలహాదారుని సంప్రదించడం మంచిది.

